


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 157 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల బుధవారం 11 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 157 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA WED 11 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## అవిశ్వాసం తేలేదాకా
# కుర్చీ ఎక్కను..
## స్పీకర్ ఓం బిర్లా సంచలన నిర్ణయం!

- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్షాల అవిశ్వాస తీర్మానం నోటీసు
- ఈ విషయం తేలేదాకా విధులకు దూరంగా ఉంటానన్న ఓం బిర్లా
- ఇది తన నైతిక బాధ్యత అని, చర్చ జరగాల్సిందేనని స్పష్టం చేసిన స్పీకర్
- మార్చి 9న అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగే అవకాశం

- మిగతా2లో



# ఏపీకి మరో వందేభారత్...
## కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రం అందజేత
- బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలును తిరుపతితో కలపాలని విజ్ఞప్తి
- దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించాలని కోరిక
- విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ ఏర్పాటుకు వినతి





పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో రైల్వే వ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే లక్ష్యంతో పలు కీలక ప్రాజెక్టులు, కొత్త సర్వీసులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు సమగ్రమైన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వెళ్లేలా వందేభారత్ రైలును కేటాయించాలని కోరారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు హైస్పీడ్ రైల్ కారిడార్లను ఏపీని తాకుతూ ప్రకటించడంపై చంద్రబాబు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో, బెంగళూరు-చెన్నై హైస్పీడ్ రైలు మార్గాన్ని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి అనుసంధానం చేయాలని ప్రత్యేకంగా కోరారు. విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలను వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచే ప్రారంభించేలా తక్షణమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

- మిగతా2లో



# "హలో ఇండియా"
# అంటూ జగన్ మరో ట్వీట్

- శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ చేశారన్న జగన్
- ఆలయాల నిర్వహణలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- తిరుపతి, సింహాచలం ఘటనలను ప్రస్తావించిన వైసీపీ అధినేత
- ప్రచారానికే తప్ప ప్రభుత్వానికి బాధ్యత లేదని ఆరోపణ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రశ్నించిన జగన్

పెన్ పవర్ డెస్క్: శ్రీశైలంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారంటూ వైసీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వ పాలనలో ఆలయాలకు వెళ్లే భక్తులకు భద్రత కరువైందని, భక్తితో యాత్రలు చేసేవారు నేడు భయంతో ఆలయాలకు వెళ్లాల్సిన దారుణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఘోర వైఫల్యాల వల్లే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు "హలో ఇండియా" అంటూ ట్వీట్ చేశారు. "శ్రీశైలం ఆలయంలో శివమాల ధరించిన భక్తులపై పోలీసుల లాఠీఛార్జ్ ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యానికి పరాకాష్ఠ. ఏటా మహాశివరాత్రికి పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇచ్చే సమయాన్ని ఏడు రోజులకు కుదించారు. దీనివల్ల భక్తులు భారీగా తరలివస్తారని తెలిసినా, అధికారులు కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ,

- మిగతా2లో



## కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు
# పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

- హిమంత, ఆయన కుటుంబం 12 వందల ఎకరాల భూమిని ఆక్రమించారన్న కాంగ్రెస్ నేతలు
- తన పరువుకు భంగం కలిగించే ఆరోపణలు చేశారన్న హిమంత
- జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై దావా వేశానన్న సీఎం

- మిగతా2లో

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక..
# 53 మంది మృతి



- లిబియా తీరంలో రబ్బరు బోటు బోల్తా
- 55 మంది వలసదారులలో 53 మంది మృతి
- మృతుల్లో ఇద్దరు పసిపిల్లలు కూడా ఉన్నట్లు వెల్లడి
- ఈ ఏడాది మధ్యధరా సముద్రంలో 500 మంది మరణించినట్లు ఐఓఎం అంచనా
- లిబియాలో నెలకొన్న అరాచకమే కారణమంటున్న నిపుణులు

- మిగతా2లో




## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో
# భారత్ పైపైకి!

- గత ఐదేళ్లలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో 79 స్థానాలు మెరుగు
- పార్లమెంటులో వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- 'డూయింగ్ బిజినెస్' బదులు వరల్డ్ బ్యాంక్ కొత్త 'బీ-రెడీ' అసెస్‌మెంట్
- 2026 నివేదికలో భారత్‌కు చోటు కల్పించనున్నట్లు వెల్లడి
- సంస్కరణల ద్వారా 47,000కు పైగా నిబంధనల భారం తగ్గింపు

- మిగతా2లో

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్..
# మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

- విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
- పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన

- మిగతా2లో





## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

- తిరుమల లడ్డూపై సిట్ రిపోర్ట్ పై చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న భూమన
- స్వాములను భయపెట్టి లేఖలు రాయిస్తున్నారని మండిపాటు
- రెడ్ బుక్ పాలన పెద్ద జీయర్ స్వామి వరకు వెళ్లిందని విమర్శ

- మిగతా2లో

## వాటర్ మార్క్ తప్పనిసరిగా
# వేయాలి...
## ఏఐ కంటెంట్‌పై కేంద్రం సంచలన ఉత్తర్వులు

- ఏఐ' కంటెంట్ దుర్వినియోగంపై సోషల్ మీడియాకు కేంద్రం కీలక ఆదేశాలు
- చట్టవిరుద్ధమైన అంశాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలు ఉండాలన్న కేంద్రం
- ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు లేబుల్ వేయాలని ఆదేశం
- దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి అవగాహన కల్పించాలన్న కేంద్రం

- మిగతా2లో





## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు..
## రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

- దేశ వ్యాప్తంగా కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం
- సిట్ నివేదికతో రంగంలోకి దిగిన ఈడీ
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారికంగా విచారణ ప్రారంభం

- మిగతా2లో

# ఏపీకి మరో వందేభారత్... కేంద్రాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటిపండ్ల ఎగుమతికి వీలుగా, 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లను కేటాయించాలని కోరారు. అలాగే ఉత్తర-దక్షిణ భారతాలను కలిపే ఇటార్సీ-విజయవాడ ప్రత్యేక సరకు రవాణా కారిడార్‌కు, ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్‌పూర్-చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిపాదించారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కొత్త రైల్వే మార్గాల ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం-మార్కాపురం మధ్య కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయడం ద్వారా శ్రీశైలం మహాక్షేత్రానికి భక్తులు సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ-బెంగళూరు మధ్య తిరుపతి మీదుగా వందేభారత్ సర్వీసును నడపాలని చంద్రబాబు కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కుప్పంలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు, అక్కడ రైలు బోగీల నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కూడా రైల్వే మంత్రిని కోరారు. సీఎం వినతులపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

**ఢిల్లీలో చంద్రబాబు ఫుల్ బిజీ!**

సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో వేర్వేరుగా భేటీ అయ్యారు. మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమైన చంద్రబాబు, రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పురోగతిని ఆయనకు వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, వ్యర్థాల నిర్వహణకు (వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని 'జీరో ల్యాండ్ ఫిల్ స్టేట్'గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 కింద రూ. 276 కోట్ల అంచనా వ్యయంతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించామని,

ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ. 105 కోట్లను వెంటనే మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఉక్కు శాఖా మంత్రి హెచ్‌డీ కుమారస్వామితోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) తిరిగి లాభాల బాట పట్టడంపై కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం అందించిన ఆర్థిక చేయూత, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మద్దతు, అలాగే స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగుల అవిరళ కృషితోనే ఇది సాధ్యమైందని కుమారస్వామికి వివరించారు. ప్రస్తుతం వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాభాలు సాధించడమే కాకుండా, పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ఐఎన్ఎల్ విషయంలో భవిష్యత్తులో కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే రకమైన తోడ్పాటును, సహకారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ భేటీల ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, సహకారాన్ని సాధించేందుకు చంద్రబాబు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

## ఎడిటర్ వ్యూ

## అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు. కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. "స్వర్గసీమ" చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన "పాతాళ భైరవి" ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, అమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్తులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే. సాంప్రదాయ సంగీతానికి భంగం వాటిల్ల నీయకుండా, సామాన్య సంగీత ప్రియులకు సైతం హృదయ రంజకంగా పాడిన "శేషశైలావాసా", "ఏడు కొండ స్వామి", రహస్యం, లవకుశ, నర్తనశాల, ఒకటేమిటి పాడిన పాటలెన్నో పండిత పామర ప్రశంసాపాత్రాలైనాయి. జన్మతః లభ్యమైన సుమధుర గంభీర గాత్రంతో గానం చేసిన "భగవద్గీత అజరామర సుస్వరాన్ని కలిగిన ఘంటసాలను అనునిత్యం స్మరణీయునిగా చేస్తూనే ఉంది.

### కాంగ్రెస్ నేతలపై రూ. 500 కోట్లకు
## పరువునష్టం దావా వేసిన అసోం సీఎం

అసోం అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఈ క్రమంలో అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ, ఆయన కుటుంబ సభ్యులు 1,200 ఎకరాల భూములు ఆక్రమించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో, కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై హిమంత రూ. 500 కోట్లకు పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేలా మాట్లాడిన కాంగ్రెస్ నేతలు జితేంద్ర సింగ్, భూపేంద్ర సింగ్ బఘేల్, గౌరవ్ గొగోయ్ లపై పరువునష్టం దావా వేశానని హిమంత తెలిపారు. మీడియా సమావేశం ఏర్పాటు చేసి తనపై దురుద్దేశపూర్వకంగా, పరువుకు భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. వారి నుంచి రూ. 500 కోట్ల నష్ట పరిహారం కోరుతూ పరువునష్టం దావా వేశానని తెలిపారు.

## లిబియా తీరంలో వలసదారుల పడవ మునక.. 53 మంది మృతి

లిబియా తీరంలో మరో ఘోర ప్రమాదం జరిగింది. వలసదారులు, శరణార్థులతో వెళుతున్న ఒక రబ్బరు బోటు మధ్యధరా సముద్రంలో మునిగిపోవడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) అధికారికంగా ధృవీకరించింది. లిబియాలోని అల్-జావియా నుంచి గురువారం రాత్రి 55 మందితో ఈ బోటు బయలుదేరింది. ప్రయాణం మొదలైన ఆరు గంటల తర్వాత, జువారా తీరానికి సమీపంలో బోటులోకి నీరు చేరి మునిగిపోయింది. ఈ దుర్ఘటనలో నైజీరియాకు చెందిన ఇద్దరు మహిళలు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు తన భర్తను కోల్పోగా, మరొకరు తన ఇద్దరు పిల్లలను కోల్పోయినట్లు కన్నీటిపర్యంతమయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ఘటన గత గురువారం జరిగినా, ఐఓఎం సోమవారం దీన్ని వెలుగులోకి తెచ్చింది. 2026లో ఇప్పటివరకు మధ్యధరా సముద్రం దాటే ప్రయత్నంలో దాదాపు 500 మంది మరణించడం లేదా గల్లంతవడం జరిగిందని ఐఓఎం తెలిపింది. ముఖ్యంగా శీతాకాలంలో స్మగ్లర్లు నడిపే పడవలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, చాలా సంఘటనలు నమోదు కావడం లేదని పేర్కొంది. 2011లో గడాఫీ మరణం తర్వాత లిబియాలో అస్థిరత పెరిగింది. ఆఫ్రికా దేశాల నుంచి యూరప్ కు వెళ్లే వలసదారులకు ఇది ప్రధాన మార్గంగా మారింది. హింస, దోపిడీ, బలవంతపు చాకిరీ వంటి భయానక పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకే ప్రజలు ఇలాంటి ప్రమాదకర ప్రయాణాలకు సిద్ధపడుతున్నారు. ఈ నేపథ్యంలో, మానవ అక్రమ రవాణా నెట్‌వర్క్‌లను అరికట్టడంతో పాటు, వలసలకు చట్టబద్ధమైన, సురక్షితమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ఐఓఎం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది.

## వాటర్ మార్క్ తప్పనిసరిగా వేయాలి...

కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా రూపొందించే కంటెంట్‌ను గుర్తించడానికి, నియంత్రించడానికి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు ఆదేశాలు జారీ చేసింది. చట్టవిరుద్ధమైన, అసభ్యకరమైన, తప్పుదారి పట్టించే విషయాలను నిరోధించడానికి ఆటోమేటెడ్ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించింది.

కృత్రిమ మేధస్సుతో రూపొందించిన కంటెంట్ కొత్త సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా లేబుల్ వేయాలని ఆదేశించింది. కంటెంట్‌ను అందరు సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి దీనిని అప్లై చేశాక లేబుల్‌ను గానీ మెటా డేటాను గానీ తొలగించడానికి లేదా కనబడకుండా చేయడానికి వీలులేకుండా ఉండాలని పేర్కొంది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే పడే పెనాల్టీలు, శిక్షల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి యూజర్‌కు సందేశాలు పంపించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఏఐ జనరేటెడ్ లేదా డీప్ ఫేక్ కంటెంటును తొలగించాలని ప్రభుత్వం లేదా కోర్టులు ఆదేశించినప్పుడు దానిని మూడు గంటల్లోనే తొలగించాలని స్పష్టం చేసింది.

## తిరుమల కల్తీ లడ్డూ కేసులో కీలక మలుపు.. రూ. 234 కోట్ల హవాలా.. రంగంలోకి దిగిన ఈడీ

తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి అంశం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది. లడ్డూ వ్యవహారంలో జరిగిన పలు అవకతవకలను సీబీఐ సిట్ తన నివేదికలో వెల్లడించింది. నెయ్యి వాసన వచ్చేందుకు పలు రసాయనాలతో నెయ్యిని తయారు చేశారని సిట్ తెలిపింది. ఆర్థిక అవకతవకలు, అవినీతి ఇందులో ఉన్నాయని వెల్లడించింది. టెండర్ల మంజూరు, నెయ్యి సరఫరా, ల్యాబ్ పరీక్షల నివేదిక విషయంలో అవినీతి చోటు చేసుకుందని సిట్ గుర్తించింది.

సిట్ నివేదిక ప్రకారం కొన్ని కాంట్రాక్టుల ద్వారా వచ్చిన లాభాలను హవాలా మార్గంలో పలు నగరాలకు మళ్లించారు. ఢిల్లీ, చెన్నై, విజయవాడ, హైదరాబాద్ వంటి నగరాల్లో హవాలా నెట్ వర్క్ ల ద్వారా డబ్బు తరలింపులు జరిగాయి. సుమారు రూ. 234.5 కోట్లకు

పైగా డబ్బు హవాలా మార్గంలో తరలించారు. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంలోకి ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగ ప్రవేశం చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ అధికారికంగా విచారణ ప్రారంభించింది. ఈడీ దర్యాప్తులో అసలైన నిజాలు, సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## వరల్డ్ బ్యాంక్ ర్యాంకింగ్స్ లో భారత్ పైపైకి!

వ్యాపార సౌలభ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)లో గత ఐదేళ్లలో భారత్ ఏకంగా 79 ర్యాంకులు మెరుగుపరుచుకుంది. ఈ విషయాన్ని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. వరల్డ్ బ్యాంక్ గ్రూప్ గతంలో ప్రచురించిన ర్యాంకింగ్స్‌లో ఈ పురోగతి నమోదైందని ఆయన తెలిపారు. వరల్డ్ బ్యాంక్ 2020లో 'డూయింగ్ బిజినెస్ రిపోర్ట్' (ఐదీ=)ను నిలిపివేసిందని, దాని స్థానంలో 2024లో 'బీ-రెడీ' పేరుతో కొత్త అసెస్‌మెంట్‌ను ప్రారంభించిందని మంత్రి తెలిపారు. 180 దేశాల్లో వ్యాపార జీవితచక్రంలోని 10 అంశాల ప్రాతిపదికన ఈ అంచనా ఉంటుందని చెప్పారు. 2026లో విడుదల కానున్న మూడో బీ-రెడీ నివేదికలో భారత్‌ను కూడా చేర్చనున్నట్టు ఆయన వివరించారు. దేశంలో వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (ఞూ××) పలు చర్యలు చేపట్టిందని జితిన్ ప్రసాద అన్నారు. ఇందులో భాగంగా 2014లో 'వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక' (దీ=ూా)ను ప్రారంభించినట్టు తెలిపారు. సింగిల్ విండో వ్యవస్థలు, భవన నిర్మాణ అనుమతుల సరళీకరణ, డిజిటల్ సేవలు వంటివి ఇందులో భాగమని పేర్కొన్నారు. ఈ ప్రణాళిక కింద ఇప్పటివరకు ఏడుసార్లు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేసినట్టు మంత్రి వివరించారు. దీని ద్వారా రాష్ట్రాల స్థాయిలో 9,700కు పైగా సంస్కరణలు అమలయ్యాయని తెలిపారు. అంతేకాకుండా, 2020లో ప్రారంభించిన 'నిబంధనల భారం తగ్గింపు' (=.జ.దీ) కార్యక్రమం కింద వ్యాపారాలు, పౌరులపై భారం మోపుతున్న 47,000కు పైగా నిబంధనలను గత ఐదేళ్లలో తగ్గించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్.. మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు

పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు.

## అవిశ్వాసం తేలేదాకా కుర్చీ ఎక్కను..

లోక్‌సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తనపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగి, పరిష్కారం లభించేంత వరకు స్పీకర్ స్థానంలో కూర్చోకూడదని ఓం బిర్లా సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇది తన నైతిక బాధ్యత అని, స్పీకర్ స్థానంపై సందేహాలు వ్యక్తమైనప్పుడు తక్షణం చర్చ జరగాలనే సందేశం ఇవ్వడానికే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయ వర్గాలు వెల్లడించాయి. మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సహా ఇతర విపక్షాలు ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చాయి. స్పీకర్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, ఇటీవల 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(ఎ) కింద ఈ నోటీసును సమర్పించాయి. దీనిపై సుమారు 120 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. తన అభిప్రాయాన్ని మంగళవారం వివిధ పార్టీల నేతలకు, ప్రతిపక్ష నాయకులకు కూడా తెలియజేశారు. ప్రభుత్వం గానీ, ప్రతిపక్షాలు గానీ కోరినా తాను తన నిర్ణయాన్ని మార్చుకోబోనని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ అవిశ్వాస తీర్మానంపై చర్చ బడ్జెట్ సమావేశాల రెండో భాగం తొలి రోజైన మార్చి 9న జరిగే అవకాశం ఉంది. అప్పటివరకు ఓం బిర్లా స్పీకర్ సీటుకు దూరంగా ఉండనున్నారు. పార్లమెంటరీ చరిత్రలో స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాసం ఎప్పుడూ నెగ్గనప్పటికీ, తాజా పరిణామంతో బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

## చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారు

తిరుమల లడ్డూపై సిట్ ఇచ్చిన రిపోర్ట్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారని ఎద్దేవా చేశారు. అందుకే కొంత మంది స్వాములను భయపెట్టి చంద్రబాబు లేఖలు రాయిస్తున్నారని ఆరోపించారు. పెద్ద జీయర్ స్వామితో బీఆర్ నాయుడు, ముద్దాడ రవిచంద్ర బలవంతంగా లేఖ రాయించారని అన్నారు. చంద్రబాబు ఆడుతున్న క్షుద్ర రాజకీయ క్రీడలో ఆధ్యాత్మికవేత్తలు కూడా నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాములను భయపెట్టి చంద్రబాబు ఏం సాధించాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. చంద్రబాబు రెడ్ బుక్ పాలన చివరకు పెద్ద జీయర్ స్వామిపైకి కూడా మళ్లిందని భూమన విమర్శించారు. కొంతమంది స్వాములకు భక్తి కంటే పైరవీలే ఎక్కువ అవసరమని అన్నారు. దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలపై ఎల్లో మీడియా దాడి చేస్తోందని మండిపడ్డారు. లడ్డూ అంశంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని సిట్ తన నివేదిలో స్పష్టం చేసిందని చెప్పారు. హైందవ సమాజానికి చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## "హలో ఇండియా" అంటూ జగన్ మరో ట్వీట్

- మొదటి పేజీ తరువాయి

వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో గంటల తరబడి పిల్లాపాపలతో భక్తులు నరకయాతన అనుభవించారు" అని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ భక్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో, పోలీసులు వారిపై విచక్షణారహితంగా లాఠీలతో దాడి చేయడం అత్యంత బాధాకరమని జగన్ పేర్కొన్నారు. కేవలం ప్రచార విన్యాసాలు, ఘటన జరిగిన తర్వాత రొటీన్ సమీక్షలకే ప్రభుత్వం పరిమితమవుతోందని, జవాబుదారీతనం అన్నదే కనిపించడం లేదని ఆరోపించారు. "2025 జనవరిలో తిరుపతి వైకుంఠ ఏకాదశి టోకెన్ల తొక్కిసలాటలో ఆరుగురు, ఏప్రిల్‌లో సింహాచలంలో గోడ కూలి ఏడుగురు, నవంబర్‌లో కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటలో తొమ్మిది మంది భక్తులు మరణించారు. ఈ ఘటనల తర్వాత కూడా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదు. తిరుమల లడ్డూ వంటి పవిత్రమైన అంశాలను రాజకీయాల్లోకి లాగి కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఇప్పుడు ఈ నీచ రాజకీయాలు రాష్ట్రంలోని అన్ని ఆలయాలకూ వ్యాపిస్తున్నాయి" అని జగన్ విమర్శించారు. సనాతన ధర్మం గురించి పదేపదే మాట్లాడే చంద్రబాబు, పవన్ కల్యాణ్.. భక్తులపై లాఠీ దెబ్బలు పడుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనకు బాధ్యత వహించి, భక్తులకు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు.

## విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన చల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్

చల్లపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 10 బాలికలు విద్యతోపాటు వారి కోసం ఏర్పాటుచేసిన చట్టాలపై కూడా అవ గాహన పెంచుకోవాలని చల్లపల్లి ఎస్ఐ దంపనపూడి దుర్గాంజనేయులు విద్యార్థినులకు సూచించారు. స్థానిక నారాయణరావునగర్ లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మంగళవారం పోక్సో చటంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ దుర్గాంజనేయులు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ మంచి, చెడు స్పర్శలపై కూడా అవగాహన పెంచుకోవాలని వివరించారు. ఏదైనా ఆపద సందర్భాలు ఎదురైతే వెంటనే. టోల్ ఫ్రీ నెంబర్లు 100, 112లకు డయల్ చేయాలని వివరించారు. అలాగే మొబైల్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరూ రక్షణ కోసం శక్తియాప్ను డైన్లోడ్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఒమెన్ పిసి నాంచారమ్మ, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పెన్ పవర్
## సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## వేగవంతమైన దర్యాప్తు సమర్ధవంతమైన నేర నియంత్రణ

### -పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, అరెస్ట్ ఉత్తర్వులను అమలు చేయాలి

### -పల్నాడు జిల్లా పోలీసు అధికారి బి. కృష్ణారావు ఐపీఎస్

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 10: పల్నాడు జిల్లా నరసరావుపేట పోలీసు కార్యాలయంలోని మంగళవారం సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారి బి. కృష్ణారావు ఆధ్వర్యంలో జనవరి 2026 నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బి. కృష్ణారావు మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో నమోదైన వివిధ రకాల నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపి, దర్యాప్తు విధానాలు మరియు నేర నియంత్రణ చర్యలపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

అరెస్ట్ ఉత్తర్వుల అమలు:
మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలు, మహిళలపై జరిగిన నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న అరెస్ట్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని కృష్ణారావు ఆదేశించారు.

తప్పిపోయిన వ్యక్తుల కేసులు:
తప్పిపోయిన వ్యక్తులకు సంబంధించిన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా త్వరిత చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రధాన నేరాలు:
హత్యలు, లైంగిక దాడులు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్ణీత గడువు లోపల విచారణ పూర్తి చేసి, న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలు దాఖలు చేయాలని ఆదేశించారు.

కొత్త నేర చట్టాల అమలు:
కొత్త నేర చట్టాల ప్రకారం నమోదైన కేసుల్లో నిర్ణీత కాల పరిమితిలో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

తలుపు కాలర్ నేరాలు:
మోసం, అధికార దుర్వినియోగానికి సంబంధించిన నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాదక ద్రవ్యాల నేరాలు:
పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరోధక చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల కేసుల్లో పెండింగ్ అరెస్టులను పూర్తి చేసి, నిందితుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణ:
జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పరిధుల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనం:
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

పాత నేరస్తులపై నిఘా:
రౌడీలు, అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి, వారు కొత్త నేరాలకు పాల్పడే అవకాశాలపై సమాచారాన్ని సేకరించాలని అయన సూచించారు.



న్యాయస్థాన వ్యవహారాలు:
న్యాయస్థానాల్లో విచారణ సక్రమంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని, సాక్షులకు ధైర్యం కలిగే విధంగా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారి నేర నియంత్రణ, వేగవంతమైన దర్యాప్తు, ప్రజల భద్రత ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమావేశం ముగింపు సందర్భంగా ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తూ, పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించే విధంగా పని చేయాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు అధికారులు, విభాగాధిపతులు, వృత్తాధికారులు, స్టేషన్ అధికారులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా వినియోగంలో వయోపరిమితి నియంత్రణపై సమగ్ర విధానం తీసుకురావాలి

### కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు వినతి

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 10: పిల్లలు, యువత భద్రత దృష్ట్యా సోషల్ మీడియా వినియోగంలో వయోపరిమితి నియంత్రణపై సమగ్ర విధానం, చట్టపరమైన వ్యవస్థను తీసుకురావాలని, అధ్యయనం చేయటానికి ప్రత్యేక కమిటీ లేదా నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని, ఇది ప్రస్తుతం తీవ్రమైన అంశమని... కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు మంగళవారం ఢిల్లీలో కలసి విన్నవించారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశంలో 1416 ఏళ్ల మధ్య వయస్సు పిల్లల్లో దాదాపు 90% మంది ఇంటిలో స్మార్ట్‌ఫోన్‌లకు అత్తుకుపోతున్నారు, వారిలో 75% కంటే ఎక్కువ మంది వినోద ప్రయోజనాల కోసం సోషల్ మీడియాను వినియోగిస్తున్నారు. 60% కంటే ఎక్కువ మంది మైనర్లు ఆన్‌లైన్ వేధింపులకు, హానికర కంటెంట్‌కు గురవుతున్నారని, తగిన భద్రతా చర్యలు లేకుండానే పిల్లల డేటాను సేకరించి వాణిజ్యపరంగా వినియోగిస్తున్నట్లు, అలాగే యువతలో ఆందోళన, డిప్రెషన్, సైబర్ వేధింపులతో మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలపై ఆర్థిక సర్వేలు దేశవ్యాప్తంగా ఆందోళన కల్గిస్తున్నాయని అయన వివరించారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు అనేక దేశాలు ఇప్పటికే చట్టపరమైన చర్యలు ప్రారంభించాయని, ఆస్ట్రేలియా 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం అమలు చేయగా, డెన్మార్క్, మలేషియా, నార్వే, యూకే, న్యూజిలాండ్ దేశాలు కూడా చర్యలు చేపట్టబోతున్నాయని ఇది సోషల్ మీడియా పై నిఘా ఉంచాలనే దానికి అంతర్జాతీయ అవగాహనకు సంకేతమని, ఈ సందర్భంగా, సోషల్ మీడియా (వయోపరిమితి, ఆన్‌లైన్ భద్రత)పై శ్రీ కృష్ణ దేవరాయలు ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లును వారికి వివరిస్తూ, ఆ బిల్లులో సోషల్ మీడియా వాడకానికి కనీస వయోపరిమితి నిర్ణయించడం, తప్పనిసరి వయస్సు ధృవీకరణ విధానం అమలు చేయడం, ధృవీకరణ సమయంలో సేకరించిన పిల్లల వ్యక్తిగత డేటాను శాశ్వతంగా తొలగించడం, అలాగే నిబంధనలు ఉల్లంఘించిన ప్లాట్‌ఫారమ్‌లపై కఠిన చర్యలు, జరిమానాలు విధించడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయని చొరవ చూపి చర్యలు తీసుకోవాలని, ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా ఈ నియంత్రంణ విధానంపై కఠినంగా ఉన్నట్లు అయన వివరించారు.



## గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు జాగిలాలతో ప్రత్యేక సోదాలు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. ఎచ్చెర్ల ఫిబ్రవరి 10: శ్రీకాకుళం జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ నిల్వలు, రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టే దిశగా జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టడంలో భాగంగా మంగళవారం ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ పరిధిలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఎచ్చెర్ల పోలీసు స్టేషన్ ఎస్సై లక్ష్మణరావు నేతృత్వంలో పోలీసు సిబ్బంది, పోలీసు జాగిలం సహకారంతో చిలకపాలెం జంక్షన్, పొందూరు రహదారి మార్గం సహా పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద ప్రదేశాలు, ముఖ్య కూడళ్లు, దుకాణాలు, వాహనాలపై క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.




అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో జిల్లా పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి వాహన పత్రాలు పరిశీలించి సరైన పత్రాలు లేనివారికి,రోడ్డు భద్రత నియమాలు ఉల్లంగించిన వారిపై జరిమానులు విధిస్తున్నారు.అనుమానం ఉన్న ప్రయాణికుల లగేజీ బ్యాగులు, సరుకులను జాగ్రత్తగా పరిశీలించి గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వలను గుర్తించే దిశగా సోదాలు నిర్వహించారు. ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సర్వే సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### -తూనుగుంట్ల సాయిబాబా



భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి, 10:
ప్రస్తుతం రాష్ట్రంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో భాగంగా సర్వే సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఈ కుటుంబ సభ్యుల సర్వే గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతున్నదన్నారు. ఇది చాలా ముఖ్యమైన సర్వే అని తెలిపారు.ప్రతి కుటుంబంలో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించబడతాయన్నారు.ఈ ముఖ్యమైన సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు చెప్ప నటువంటి వారి వివరాలు ప్రభుత్వం వద్ద సమాచారం ఉండదని సాయిబాబా తెలిపారు.ఫలితంగా ప్రభుత్వం ద్వారా లభించే ఎటువంటి పథకాలు గాని, సంక్షేమం గాని, అభివృద్ధి గాని మీకు అందే అవకాశం ఉండదన్నారు.గ్రామవాసులు ఎక్కడెక్కడ ఉన్నా ఈ సర్వే సమయంలో భట్టిప్రోలు వచ్చి మీ కుటుంబ సభ్యుల సర్వేలో పాల్గొని వివరాలు చెప్పి ప్రభుత్వానికి గ్రామ సచివాలయానికి సహకరించవలసిందిగా సాయిబాబా కోరారు.

## సేవలో ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు పోలీసు శాఖ అండ



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 10: ప్రజల రక్షణ కోసం సేవలందిస్తున్న హోంగార్డు సిబ్బంది కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుంది పల్నాడు జిల్లా అదనపు పోలీసు అధికారి జె.వి. సంతోష్‌పల్నాడు జిల్లాకు చెందిన హోంగార్డు సిబ్బంది నంబరు 1187 ఎస్.కే.ఖాసీం అలీ, ఇంటెలిజెన్స్ విభాగంలో డిప్యుటేషన్ పై నరసరావుపేటలో విధులు నిర్వహిస్తూ, తేదీ 20102025 న ప్రమాదవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు సిబ్బంది కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలియజేస్తూ, మంగళవారం పల్నాడు జిల్లా అదనపు పోలీసు అధికారి జె.వి. సంతోష్ చేతుల మీదుగా ప్రమాద బీమా పథకం కింద మంజూరైన పది లక్షల ముప్పై ఐదు వేల రూపాయల చెక్కును మృతి చెందిన ఖాసీం అలీ భార్య ఎస్.కే. షర్మిలకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు పోలీసు అధికారి మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం నిరంతరం సేవలందించే హోంగార్డు సిబ్బంది సేవలు అత్యంత ప్రశంసనీయం అని, వారి కుటుంబాలకు ఎలాంటి ఆపద వచ్చినా పోలీసు శాఖ అండగా నిలుస్తుందని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు అధికారితో పాటు పోలీసు కార్యాలయ బీ విభాగం పర్యవేక్షకుడు ఎస్.కే.ఎం.డి. షఫీఉల్లా పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై రైడ్ 9 మంది అరెస్ట్, రూ.1,02,150/- నగదు స్వాధీనం:

### 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు అందిన సమాచారంతో వేగంగా స్పందించిన పోలీసులు

### నగదుతో పాటు 9 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్

### అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి-జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 10:
జిల్లాలో నేరాలను, చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, తెలిపారు. నేరాలను మరింత సమర్ధవంతంగా కట్టడి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు.
బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక డంపింగ్ యార్డ్ పరిసరాలలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని మంగళవారం 112 నెంబర్‌కు సమాచారం అందిందన్నారు. ఆ సమాచారం ఆధారంగా కర్లపాలెం ఎస్.ఐ ఎస్.రవీంద్ర తక్షణమే స్పందించి వారి సిబ్బందితో కలిసి వెళ్ళి పేకాట శిబిరంపై మెరుపు దాడి చేశారన్నారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి జూదానికి ఉపయోగిస్తున్న రూ.1,02,150/- నగదును సీజ్ చేయడంతో పాటు 9 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పేకాట, కోడిపందాలు ఇతర అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలో పలు పేకాట స్థావరాలను గుర్తించి, వాటిపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖ పరంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వేగవంతంగా స్పందించి పేకాట శిబిరంపై మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న కర్లపాలెం ఎస్.ఐ, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నరసరావుపేట అభివృద్ధికి రూ.23.60 కోట్ల భారీ నిధులు మంజూరు

**-తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 10: నరసరావుపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ క్రమంలో రూ.23.60 కోట్ల భారీ నిధులతో పలు కీలక పనులు చేపడుతున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. మంగళవారం నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూ.23.60 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చేయడం ప్రధాన లక్ష్యంగా ఆధునిక సదుపాయాలతో 2 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలోని రావిపాడు రోడ్డులో గల కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్ ప్రాంగణంలో రూ.10 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల నూతన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం, అదే విధంగా పట్టణ నూతన బైపాస్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు



వెల్లడించారు. నకరికల్లు చెరువు నుండి శాంతినగర్ ఫిల్టర్ హౌస్ వరకు 11 కిలోమీటర్లు 600 డయామీటర్లు వెడల్పు గల నూతన పైప్ లైన్ ఏర్పాటు, నరసరావుపేట పట్టణంలో తాగునీటి సరఫరాకు నూతన పైప్ లైన్ ఏర్పాటు,పాత పైప్ లైన్లు మరమ్మత్తులు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ రెండు ట్యాంకుల నిర్మాణం పూర్తయితే పట్టణంలో నీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అయన తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు గతంలో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ ప్రాజెక్టులు అమలులోకి వస్తే ఆ శివారు కాలనీ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా రెడ్డి నగర్, పోస్టల్ కాలనీ, బైపాస్ రోడ్ పరిసరాలు, వల్లపు చెరువు, సాయి నగర్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల ప్రజలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి మౌలిక సదుపాయాలను విస్తరించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కేవలం రోడ్లు, భవనాలకే పరిమితం కాకుండా ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తాగునీరు ప్రతి కుటుంబానికి సులభంగా అందేలా శాశ్వత ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ బీ. శ్రీనివాసరావు వారి సిబ్బంది, నరసరావుపేట పురపాలక సంఘ కమిషనర్ రవికుమార్, డీఈ సయ్యద్ రఫీక్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రతీకగా బందరును తీర్చిదిద్దుతా

**- ఇప్పటికే రూ.54 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం - రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు తొలి ప్రాధాన్యం**

**- మచిలీపట్నంలో పలు రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 10:

మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి వీధికి, ప్రతి గ్రామానికీ మంచినీటి సదుపాయం, రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధి హామీ నిధుల్లో రూ.90 లక్షలతో మంగినపూడి బీచ్ వద్ద, రూ.60 లక్షలతో పోతేపల్లి జ్యువెలరీ పార్కు వద్ద సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పోతేపల్లి జ్యువెలరీ పార్కులోని పలు పరిశ్రమలు, షాపుల్లో కలియదిరిగారు. జ్యువెలరీ తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోతేపల్లి జ్యువెలరీ పార్కు మన అస్తిత్వానికి నిదర్శనం. అలాంటి కళను కాపాడుకోవడంతో పాటుగా, తగిన గుర్తింపు తీసుకు రావడం, పారిశ్రామికవేత్తలకు సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెడతానన్నారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మచిలీపట్నంలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.54 కోట్లు ఖర్చు చేశాం. రోడ్లు అన్నింటినీ అభివృద్ధి చేస్తున్నాం. మంగినపూడి బీచ్‌ను అభివృద్ధి చేస్తున్నందువలన జనాభా పెరుగుతున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. అదే సమయంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా రోడ్లను పూర్తి చేశాం. డ్రైన్లను కూడా పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. పోతేపల్లి జ్యువెలరీ పార్కును మోడల్ పార్కుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతానికి తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలున్నాయి. ఎంతో ప్రఖ్యాతిగాంచిన గోల్డ్ కవరింగ్ జ్యువెలరీ పరిశ్రమలున్నప్పటికీ సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసంది. ప్రధానంగా డ్రైనేజీ సమస్యల కారణంగా ఇక్కడ పని చేసే మహిళలు అనారోగ్యం పాలవుతున్నారు. త్వరలోనే రోడ్డు నిర్మాణంతో పాటుగా, డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్లపై ఎక్కడా మురుగు నిలిచేందుకు ఆస్కారం లేకుండా చూడాలని, అవసరమైతే రోడ్డును ఎత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో రాజ్యసభ సభ్యులు చిరంజీవి గారి నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఆటోనగర్ ప్రాంతంలో ఓవర్ హెడ్ ట్యాంకు లేకపోవడంతో తాగునీటికి



ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. త్వరలోనే ఏపీఐఐసీతో సంప్రదించి ఆటోనగర్లో ఓవర్ హెడ్ ట్యాంకర్ ఏర్పాటు చేస్తాం. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసినప్పటికీ గత ఐదేళ్ల నిర్లక్ష్యంతో ట్రాక్ పాడైంది. భవిష్యత్తులో మరింత సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రచిస్తాను. మోడల్ పార్కుగా అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుపుతానని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు , డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ , గోపు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ.. ఆరోగ్యం.. సైకిళ్లతో సాధ్యం

**- బైకులు, కార్ల బదులు సైకిళ్ల వినియోగం పెరగాలి- ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్నీ కాపాడుకుందాం**

**- మంగినపూడి బీచ్ వద్ద సొంత ఖర్చులతో 10 సైకిళ్లు ఏర్పాటు చేస్తా - మార్కెట్ యార్డు వద్ద ఈ సైకిళ్ల పంపిణీలో మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 10:

సైకిల్ వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటుగా.. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునే వెసులుబాటు కలుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని మార్కెట్ యార్డు వద్ద డ్వాక్రా మహిళలకు ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నప్పటి సైకిల్ స్మృతులను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సబ్సిడీతో ఎలక్ట్రిక్ సైకిళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. సైక్లింగ్ ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను అందరికీ తెలియజేస్తున్నాం. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో సైకిళ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. సుమారు రూ.35 వేల విలువైన సైకిళ్లను రూ.24 వేలకే అందిస్తున్నారు. ప్రతి నెలా కొంత మొత్తం చెల్లించుకోవడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు డబ్బు కూడా వృధా కాకుండా కాపాడుకునే అవకాశం లభిస్తోంది. మంగినపూడి బీచ్ లో 10 సైకిళ్లు కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. బీచ్ చూడ్డానికి వచ్చిన వారికి సైకిళ్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రత్యేకంగా డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి హ్యాపీ ఆంధ్రప్రదేశ్ కావాలని ఆశిస్తున్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే హ్యాపీగా ఉంటాం, హ్యాపీగా ఉంటేనే



ఆదాయం వస్తది. ఆరోగ్యం పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు ఎదురవకుండా ఉండాలంటే వ్యాయామాన్ని నిత్య జీవనంలో అలవాటుగా చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# రెండు కోట్ల రూపాయలతో పరమేశ్వరుని లింగ స్పర్శ దర్శన ఆలయ ఏర్పాటునకు శ్రీకారం.

చల్లపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 10

శివుని స్పర్శ దర్శనం కల్పించే ఉద్దేశ్యంతో సుమారు రూ. 2 కోట్లతో నిర్మించనున్న ఆలయానికి మండల పరిధిలోని కొత్తమాజేరు గ్రామంలో మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈఏడాది జనవరి 25వ తేదీన కొత్తమాజేరులో పూర్వ విద్యార్థుల, నివాసితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.విచ్చేసిన నాటి గ్రామస్థులు అందరూ గ్రామంలో చుట్టుపక్కల ఎక్కడా లేనివిధంగా లింగాకారుడైన శివున్ని భక్తులు స్వయంగా స్పర్శదర్శనం చేసుకునేలా ఆలయాన్ని నిర్మించాలని అనుకున్నారు. దీంతో కొత్తమాజేరు పూర్వ నివాసి ప్రస్తుతం గుడివాడలో నివాసం ఉంటున్న ఆరెకపూడి శంకరరావు కుమారుడు శ్రీనివాసరావు గ్రామానికి గల ప్రధాన రహదారిప పక్కన ఉన్న తన 55 సెంట్లు స్థలాన్ని ఆలయ నిర్మాణానికి దాసంగా ఇచ్చారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణానికి కూడా స్వామి అవకాశం ఇచ్చినంత వరకు తన వంతు సాయం అందిస్తానని శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.శ్రీనివాసరావుకుతోడు పూర్వ నివాసితులు, విద్యార్థులు కూడా మందుకు రావటంతో ఆలయన నిర్మాణానికి బుధవారం తొలి అడుగు పడింది. ఖమ్మంకు చెందిన పండితులు వంశీ ఆధ్వర్యంలో ఆగమశాస్త్రం ప్రకారం ఆలయ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. పశ్చిమ ముఖంగా ఉండే ఈ ఆలయాన్ని అనేక ప్రత్యేకతలతో నిర్మిస్తున్నామని శంకుస్థాపశకు ముందే కమిటి ఏర్పాటుచేస్తామని తలశిల చంద్రశేఖర్ చెప్పారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాతలు బొర్ర అగ్గిరాముడు, నామా వెంకటరావు, కమ్మిలి వెంకటసుబ్బారావు, బండి నాగార్జున, వేములపల్లి పిచ్చేశ్వరరావు, వేమూరి రమేష్, గుత్తికొండ రామకృష్ణ, వెనిగళ్ల మురళీకృష్ణ, నాదేళ్ళ పూర్ణచంద్రరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, మక్కిన శివనాగేశ్వరరావు, కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోవాలి:- ఎస్సై ఆర్. వెంకటేశ్వరరావు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 10 :

నాదెండ్ల: మండలంలోని పెట్రోల్ బంకు వద్ద మంగళవారం ఎస్సై ఆర్. వెంకటేశ్వరరావు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుంటూరుకర్నూలు రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు.



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఇచ్చిన పక్షంలో తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటో డ్రైవర్లు మితి వేగంతో వాహనాలు నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించకూడదని సూచించారు. ఇటీవల కూలీలను అధిక సంఖ్యలో ఆటోలలో తరలిస్తున్న ఘటనలు గమనించామని, ఇలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు

# ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం

**-పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్**

**-బంటిమిల్లి మండలం అర్థమూరు గ్రామంలో జై భారత్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే**

**-ప్రకృతి వ్యవసాయం అంటే పంటను పెంచడమే కాదు - ప్రకృతిని బలపరచడం**

**-పంటల మార్పిడి (క్రాప్ రోటేషన్) నేలను బలపరచి రైతుకు లాభం తీసుకొస్తుంది**

**-రసాయనాలకు ఖర్చు పెట్టినదానికన్నా - ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తక్కువ**

**-భూమికి రైతుకు శాశ్వత లాభాలు వస్తాయి**

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 10:

బంటిమిల్లి మండలం అర్థమూరు గ్రామంలో జై భారత్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ....ప్రకృతి వ్యవసాయం అంటే పంటను పెంచడమే కాదు –ప్రకృతిని బలపరచడంఅని రైతులకు పంటల మార్పిడి (క్రాప్ రోటేషన్) నేలను బలపరచి రైతుకు లాభం తీసుకొస్తుంది అని తెలియజేశారు.



రసాయనాలకు ఖర్చు పెట్టినదానికన్నా – ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడి తక్కువ – భూమికి రైతుకు శాశ్వత లాభాలు వస్తాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల శ్రేయస్సు కొరకు వ్యవసాయ శాఖ లో భాగమైన ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, రైతుల శ్రేయస్సు కొరకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు చేస్తున్నాం- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, (పెన్ పవర్ )ఫిబ్రవరి 10:

మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్ లో వారి అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నెం. 84 లోని నిబంధనల ప్రకారం 308 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేశామన్నారు. ఇంకా అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి ఈనెల 24వ తేదీన జరిగే మూడో విడత సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.అక్రిడిటేషనులు మంజూరు కానీ పాత్రికేయులు వారి అర్హతకు సంబంధించి ఆధార పత్రాలు, అనుబంధ పత్రాలు



జతపరచి మరల సమర్పించిన యెడల పరిశీలించి అక్రిడిటేషనులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా ఉన్న వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, మీడియా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమితులైన అడితి నాగూర్ ను అభినందించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 10 :

చిలకలూరిపేట : మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా యువ నాయకులు అడితి నాగూర్ ను నియమించడం జరిగింది.గతంలో పట్టణ ప్రచార కార్యదర్శి గా పని చేసిన అనుభవం ఉన్న నాగూర్ ను కార్యదర్శిగా నియమించిన ప్రత్తిపాటి పుల్లారావు . ఈ సందర్భంగా ప్రత్తిపాటి కి నాగూర్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్తిపాటి పుల్లారావు నిర్దేశనంలో పార్టీ అభివృద్ధికి ఒక కార్యకర్తలా పని చేస్తానని ఈ సందర్భంగా నాగూర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరీముల్లా, షేక్ రఫానీ, పఠాన్ సమద్ ఖాన్, మద్దూమల రవి,మద్దిబోయిన శివ,బేరింగ్ మౌలాలి, వహాబ్,బ్యాటరీ జిలాని, మురకొండ మల్లి బాబు,పిల్లి కోటి, మజాహర్,బ్యాంకు బాజీ, రియాజ్, కరీం, చోటు, కరీముల్లా, ఖాజా, కొండా వీరయ్య, గొట్టిపాటి బాబు, బాజీ,కనమర్లపూడి రమేష్,గట్టుపల్లి మాణిక్యారావు,హనుమాన్ సింగ్, అబ్దుల్లా తదితరులు పాల్గొనడం జరిగింది.



# మహాశివరాత్రి తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

**మెగా శానిటేషన్ డ్రైవ్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు**
**పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లు చీపుర్లు చేతబట్టి శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 10: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వార్షికోత్సవ తిరుణాళ్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు. మంగళవారం ఉదయం నరసరావుపేట పట్టణంలోని చిత్రాలయ థియేటర్ వద్ద గల ఆజాద్ సెంటర్ నుండి యలమందల బైపాస్ రోడ్డువరకు మెగా శానిటేషన్ డ్రైవ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని చీపుర్లు పట్టుకుని రోడ్లను శుభ్రం చేశారు. ప్రముఖ వైద్యులు స్వయంగా శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొనడం చూసి పట్టణ ప్రజలు ఉత్సాహంగా స్పందించి స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో భాగమయ్యారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు



అమృతలూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ ఫిబ్రవరి, 10: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు, కొల్లూరు మండలాల నుండి ఇరువురికి ఎల్ఓసి చెక్కులు అందించబడ్డాయి. కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన జొన్నకూటి వీర నాగ పార్థు మరియు అమృతలూరు మండలం,పాంచళవరం గ్రామానికి చెందిన తురుమెళ్ళ నవీన్ లు, అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో
జొన్నకూటి వీర నాగ పార్థు గారికి రూ 4,00,000 లు,
తురుమెళ్ళ నవీన్ కు రూ 49,987లు
మొత్తం రూ 4,49,987 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో మంగళవారం అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# తహశీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అదనపు నిధులు మంజూరు చేయాలని మంత్రి అనగాని కి ఎమ్మెల్యే విన్నపం:



పెను పవర్ బ్యూరోబాపట్ల ఫిబ్రవరి 10: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల తహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కోరారు.రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన ఎమ్మెల్యే, ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూపిట్టలవానిపాలెం మండల ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రారంభించిన తహశీల్దార్ కార్యాలయ నూతన భవన పనులు నిధుల కొరత కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయని ప్రస్తుతం పాత భవనంలో కార్యకలాపాలు సాగించడం వల్ల సిబ్బందికి, పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి, భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మంత్రిని కోరారుఎమ్మెల్యే విన్నపంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి, నిధుల విడుదలకు సంబంధించి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 10 ఏకాగ్రత, పట్టుదల దానికితోడు సృజనాత్మక జతకలిస్తే అద్భుత చిత్రాలు గీయగలరు చిన్నారులు అని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు. మంగళవారం విజయలక్ష్మిపురంలోని రోటరీ కళ్యాణ మండపం నందు రోటరీ యువజన వారోత్సవాలు సందర్భంగా చిన్నారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటేరియన్ అసిస్టెంట్ గవర్నర్ పి రాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రోటరీ క్లబ్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిభ పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు స్వీయ సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని వివరించారు. చిన్నారుల్లో ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని వాటిని ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు వేదికగా మారుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్, రోటరీ సీనియర్ సభ్యులు జిట్టా శ్రీనివాసరావు, బూర్లే రామ సుబ్బారావు, హరిబాబు, డాక్టర్ వీర రాఘవయ్య, న్యూ జనరేషన్ చైర్మన్ రమేష్ బాబు, ఖాసిం, జెవి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# సయ్యద్ రహీమ్ మృతి పార్టీకి తీరని లోటు: నివాళులర్పించిన వరికూటి అశోక్ బాబు

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి, 10:
వైయస్సార్సీపి నాయకులు సయ్యద్ రహీం మృతి పార్టీకి తీరని లోటని వరి కోటి అశోక్ బాబు అన్నారు.భట్టిప్రోలు మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ నభి తండ్రి స్వర్గీయ సయ్యద్ రహీమ్ సోమవారం రాత్రి స్వర్గస్తులైయారు.విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మంగళవారం వైసీపీ నాయకులతో కలిసి కీర్తిశేషులు సయ్యద్ రహీమ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అశోక్ బాబు తో పాటు భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సయ్యద్ రహీమ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు

# నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చెయ్యాలి.

**-కార్మిక సంఘాల బైక్ ర్యాలీ**



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 10: కార్మిక వర్గాలకు తీవ్ర నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, పంటలకు మద్దతు ధరల చేయాలనే తదితర డిమాండ్లతో ఈనెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు అన్ని రంగాల ప్రజలు భాగస్వామ్యం కావాలని కార్మిక, కర్షక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిఐటియు, ఎఐటియుసి,ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘాల అధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా బాపట్లలో ప్రచారం చేయడం జరిగింది బాపట్ల జిల్లా సిఐటియు కార్యదర్శి సి. హెచ్. మజుందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల మెడలకు ఉరి తాళ్లను బిగించే లేబర్ కోడ్లు తెచ్చిన కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో ఆడుకుంటోందని మండిపడ్డారు. కార్పొరేట్ వ్యవసాయం తీసుకొచ్చి రైతులను రోడ్డు మీద పడేయాలని కుట్ర చేయగా రైతులు పోరాటాలతో అడ్డుకున్నారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు

# రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు : ప్రత్తిపాటి

**రూ.52 లక్షలతో మూడు వార్డుల్లో నిర్మించనున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 10 : చిలకలూరిపేట : 2014-19లో చిలకలూరిపేట పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్డు అనేది లేకుండా సీసీ రోడ్లు నిర్మించామని, భవిష్యత్ లో నివాసాలు విస్తరించే మారుమూల ప్రాంతాల్లో కూడా సీసీ రోడ్లు వేయించామని, నాడు పట్టణ ప్రజలు కోరిన విధంగా అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయించినట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. పట్టణంలోని 12, 17 వార్డుల్లో రూ.32 లక్షలతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు, 14వ వార్డుల్లో రూ.20 లక్షలతో నిర్మించనున్న డ్రైన్ల పనులకు మంగళవారం ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మీడియాతో మాట్లలాడారు. 12 వార్డులో 43 సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్డు పూర్తిగా కుంగిపోవడంతో కొత్తగా సీసీ రోడ్డు నిర్మాణం, డ్రైన్లు, తాగునీటి వాటర్ లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు. . మొత్తం రూ.52 లక్షలతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల ఛిరకాలకోరిక నెరవేర్చామని నెలరోజుల్లో మొత్తం పనులు పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారుకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు.

రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అభివృద్ధి పనులు..

పట్టణంలో అభివృద్ధి పనులకు గాను పురపాలక శాఖ మంత్రి నారాయణ రూ.5 కోట్ల ప్రత్యేక జనరల్ ఫండ్ కేటాయించారని, ఆ నిధులతో రోడ్లు..డ్రైన్ల నిర్మాణం, తాగునీటి సరఫరా ఇతర మౌలిక వసతుల కల్పన పనులు పూర్తిచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమిప్రభుత్వంలో సకాలంలో వారి సమస్యలు పరిష్కారమవుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు.

గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణ వ్యాప్తంగా రోడ్లు, డ్రైయిన్లు, కమ్యూనిటీ భవనాలు, పాఠశాలలు, తాగునీటి సరఫరా వంటి అభివృద్ధి పనుల్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసినట్టు ఆయన చెప్పారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడా ఒక్క చిన్న ఇటుక కూడా వేసింది లేదన్నారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డీఈ అబ్దుల్ రహీమ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, జారినా సుల్తానా, టీడీపీ నాయకులు బేరింగ్ మౌలాలి, మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, సయ్యద్ వహబ్, మురకొండ మల్లిబాబు, గట్టినేని విజయ్ సాయి, షేక్ బాజీ, పిల్లి లెనిన్, గెరా రాము, గట్టుపల్లి మాణిక్యారావు, పిల్లి ధనలక్ష్మి, షేక్ బారి, షేక్ బాజీ, బీడింగ్ కరీముల్లా, పుల్లగూర భరత్, చింతకాయల కోటి, వార్డు నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు



# పొన్నాల కాలువపై మంత్రి స్పందన

**-నిధులు విడుదల చేస్తామని ప్రకటన:**

**- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు హర్షం:**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 10:

అకాల వర్షాలతో తల్లడిల్లి పోతున్న తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. కర్లపాలెం మండలంలోని పొన్నాల కాలువ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేలా సంబంధిత శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. తీర ప్రాంత ప్రజల కష్టాలు తీర్చేందుకు మంత్రి ఇచ్చిన హామీతో మోక్షం లభించబోతుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ హర్షం వ్యక్తం చేశారు.

అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పొంగి ప్రవహించే పొన్నాల కాలువతో కర్లపాలెం మండల ప్రాంతంలోని అనేక తీర గ్రామాలు అనాదిగా అల్లాడుతున్నాయి.

పెదగొల్ల పాలెం, ప్యార్లిపాడు, తుమ్మలపల్లి, నర్రావారిపాలెం, కట్ట వాద ప్రజలకు పొన్నాల కాలువ వల్ల పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు. భారీ వర్షాల సమయంలో ఈ కాలువ ద్వారా పొంగి ప్రవహించే నీటితో రహదారులు మొత్తం స్తంభించిపోతున్నాయని అన్నారు. రవాణా వ్యవస్థ పూర్తిగా దీనివల్ల నిలిచిపోతుందని వివరించారు. వర్షాల సమయంలో ఐదు గ్రామాల ప్రజలకు పొన్నాల కాలువ శాపంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు. కట్టలు బలహీనంగా మారటం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతుందని చెప్పారు. సారవంతమైన భూములు, అనేక పంటలు పండించే ఈ గ్రామాల్లో పొన్నాల కాలువ ప్రవహించే రోడ్డు ను అభివృద్ధి చేయటం ద్వారా రైతుల ఉత్పత్తులకు సులువైన రీతిలో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని వివరించారు. పొన్నాల వాగు మీదుగా ఎత్తు పెంచి ఏర్పాటు చేసే రహదారితో రైతులకు ఎంతో వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మంత్రి జనార్ధన్ రెడ్డికి వివరించారు. దీనికోసం రూపొందించిన మూడు కోట్ల 75 లక్షల అంచనాలతో పత్రాన్ని మంత్రికి అందజేశారు.

దీని అభివృద్ధికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జనార్దన్ రెడ్డి త్వరలోనే ఆయా నిధులు మంజూరు చేసేందుకు తగిన హామీ ఇచ్చారని నరేంద్ర వర్మ తెలిపారు. తీర ప్రాంత గ్రామాల్లో పొన్నాల కాలువ అభివృద్ధి ద్వారా వేలాది మంది రైతులకు వెసులు బాటు కలగబోతుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు



# 13వ తేదీన మంగళగిరిలో జాబ్ మేళా జాబ్ మేళా పోస్టర్ ను విడుదల చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
గుంటూరు జిల్లా,మంగళగిరిలో ఈ నెల13వ తేదీన నిర్వహిస్తునజాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జాబ్ మేళా పోస్టర్ ను మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి మరియు మంగళగిరి నియోజకవర్గం శాసన సభ్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి వెజిటబుల్ మార్కెట్ దగ్గర ఉన్న వి.టి.జి.ఎం - ఐ.వి.టి.ఆర్ డిగ్రీ కళాశాలలో 13వ తేదీన జాబ్ మేళా జరుగుతుందన్నారు. జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 15 కంపెనీలు పాల్గొంటున్నాయని, 597 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముందు ఉద్యోగంలో చేరాలని తద్వారా నైపుణ్యం పెంచుకుని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. నైపుణ్యం ఉంటే అవకాశాలు అందివస్తాయని చెప్పారు.
జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి బి.టెక్ వరకు చదువు కొన్న ప్రతి ఒక్కరు పాల్గొన వచ్చున్నారు. ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కాల్-ఎం సి సి (ట్టేక్)నిక్ లిమిటెడ్, మణిపాల్ హాస్పిటల్స్, ట్రెంట్ లిమిటెడ్, చెరిష్ పవర్ టెక్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయని చెప్పారు. విద్యార్హతలు అనుసరించి రూ. 9 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని అన్నారు.
ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగాల వరకు చదువుకున్న 18 నుండి 25 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతి, యువకులు బయోడేటా లేదా రెస్యూమ్, విద్యార్హత సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చని తెలిపారు. జాబ్ మేళా 13వ తేది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని చెప్పారు.
వివరాలకు
జి.వి.ఎస్. సాయి కుమార్ (8074597926), ఎస్.కె.బాజీ (7780588993), దామా వెంకట సందీప్ (9966788993) లను, 9988853335, 8712655686, 8790118349, 8790117279 సంప్రదించవచ్చని వివరించారు.
ఔత్సాహిక యువతి, యువకులు అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రములో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి పాల్గొనారు

# తిరుపతి దేవస్థాన లడ్డు విషయం గురించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్ర ప్రచారం.. బలసాని...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు బైపాస్ రోడ్డులో గల ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయం గురించి, కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలపై మీడియా సమావేశం నిర్వహించిన, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బలసాని కిరణ్ కుమార్.
ఈ సందర్భంగా, బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దుష్ప్రచారాలు ప్రచారం చేయడం వెన్నతో పెట్టిన విద్య.
గతంలో, విజయవాడలో వరదలు సంభవించిన సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించే క్రమంలో కల్తీ నెయ్యి అనే అంశంతో ప్రజలను తప్పుదోవ పట్టించారు.
సిట్ నివేదికలో కల్తీ జరగలేదు అని చెప్పిన వినకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేశారు.
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జంతువుల కొవ్వు కలిపారు అని విష ప్రచారం చేసి, కలియుగ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు.
కేవలం, మా నాయకుడు వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ని రాజకీయంగా ఎదుర్కోలేక, ఇలాంటి దుష్ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేశారు.
మొన్నటికి మొన్న, కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి, పెమ్మసాని చంద్రశేఖర్ అంత ఉన్నత చదువులు చదువుకుని, ప్రత్యక్ష దాడులకు ప్రేరేపించారు.
పెమ్మసాని చంద్రశేఖర్ ప్రోద్బలంతోనే ఆరోజు, మా సీనియర్ నాయకులు మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై మరియు వారిపై దాడి చేశారు.
స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి ఒక స్త్రీ అయ్యుండి, స్వయానా తానే వెళ్లి ఇంటిలోని మహిళలపై దాడి చేయించడం దుర్మార్గమైన చర్య.
ఒక మహిళగా, స్థానిక ఎమ్మెల్యేగా గల్లా మాధవి కార్యకర్తలను సమన్వయం చేయాల్సింది పోయి, తానే దగ్గరుండి అంబటి రాంబాబు ఇంటి పై దాడి చేయించారు.
ఇంత జరుగుతున్న గుంటూరు జిల్లాలోనే ఉంటూ, అధికారులను కానీ, వారి ఎమ్మెల్యేలను కానీ కనీసం ఒక మాట కూడా అనకుండా, స్వయాన ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ మౌనం పాటించడం చాలా ఆశ్చర్యంగా ఉంది.



ఇకనైనా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పాలన చేయమని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మాపై, మా కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా, బెదిరించిన, దాడులకు పాల్పడిన వెనకడుగు వేయబోమని, మా అధినేత జగన్ మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించండి..ఎమ్మెల్యే నసీర్..



బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
త్వరలో రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో గుంటూరు నగరంలోని మసీదుల వద్ద శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ అని, ఈ నేపథ్యంలో మసీదుల వద్ద ఎప్పటికప్పుడు శానిటేషన్ సక్రమంగా ఉండేలా దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో ఆవుల రోడ్లపై ఎక్కడంటే అక్కడ ఉంటున్నాయని, వీటి కారణంగా ప్రమాదాలు జరిగే మైక్రో ప్యాకెట్ల వారీగా శానిటేషన్ పై పర్యవేక్షణ ఉండాలన్నారు. డ్రెయినేజీల నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించవద్దని చెప్పారు. ప్రతి ప్రాంతంలో తడి, పొడి చెత్త కలెక్షన్ పక్కాగా ఉండాలని సూచించారు. మురుగు, చెత్త నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, తద్వారా వ్యాధులు ప్రబలుతాయని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించబోమన్నారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో బ్లాక్ పాయింట్స్ (చెత్త నిల్వ చేసే ప్రదేశాలు) కనిపిస్తున్నాయని, వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి...

## -సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్..

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 10 : చిలకలూరిపేట : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పరిజ్ఞానంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా చెప్పినట్లుగా నకిలీ వీడియో ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తున్నారని అటువంటి సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజికవేత్త & అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ కోరారు.గత కొన్ని రోజులు నుండి సోషల్ మీడియాలో =o. 22,000/- ఆన్లైన్ ద్వారా డిపాజిట్ చేస్తే లక్షల్లో ఆదాయం వస్తుంది అని అందుకు ఈరోజు సాయంత్రం వరకే ఈ అవకాశం ఉంది అని పదే పదే ప్రతిరోజు అదే మాట చెబుతూ, ప్రజలను మోసం చేస్తున్నారని భాను ప్రసాద్ తెలియజేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని పల్నాడు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దృష్టికి తీసుకువెళ్లగా, ఎస్పీ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వీడియోనే కాకుండా,మరో కేంద్రమంత్రి అమిత్ షా తో పాటు ఇన్ఫోసిస్ చైర్మన్ నారాయణమూర్తి భార్య అయిన సుధా మూర్తి వీడియోలను ఉపయోగిస్తున్నారని అన్నారు. వీలైనంత త్వరగా పోలీసులు సైబర్ నేరగాళ్ల ముఠాను పట్టుకొని ప్రజలమోసపోకుండా కాపాడాలని కోరారు



# పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలి...

## -జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా...



పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
పారిశ్రామిక పార్కులకు స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో ఒక పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రాంతాల్లో స్థలాలు గుర్తించినట్లు నివేదికలు అందాయని, మిగిలిన నియోజక వర్గాలలో త్వరగా గుర్తించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. మండలాల్లో ఉన్న గృహ లే అవుట్లు, అందులో ఉన్న మౌలిక వసతులు వివరాలు సమర్పించాలని ఆదేశించారు. లే అవుట్ లో స్థలాలు, ఇల్లు లబ్ధిదారుల వివరాలు పొందుపరచాలని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్ సీ.పీ రాష్ట్ర మహిళా విభాగ సహాయ కార్యదర్శిగా నియమితులైన కందుకూరి జ్యోతి...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, ఇటీవల వై.యస్.ఆర్ సీ.పీ రాష్ట్ర మహిళా విభాగ సహాయ కార్యదర్శిగా నియమితులైన కందుకూరి జ్యోతి, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.
ఈ సందర్భంగా బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో, ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ సీ.పీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....



# అన్నక్యాంటీన్ కి వచ్చిన ప్రజలకి కొంతమందికే ఆహారం అందుతుంది కమిషనర్ కి ఫిర్యాదు..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు వస్తున్నవారి సంఖ్యకు తగిన విధంగా ఆహారం ఇండెంట్ పెట్టుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకూడదని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మిర్చి యార్డ్ దగ్గర లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా క్యాంటీన్ కి వచ్చిన కొందరు ఉదయం టిఫిన్ అందలేదని, మధ్యాహ్నం కూడా భోజనం తక్కువ మందికే అందుతుందని ఫిర్యాదు చేయగా, కమిషనర్ అక్షయపాత్ర నోడల్ అధికారితో మాట్లాడుతూ, మిర్చి సీజన్ ప్రారంభం కావడం వలన క్యాంటీన్ కి వచ్చే వారి సంఖ్య పెరుగుతుందని, కనుక రోజువారీ ఇండెంట్ కంటే కనీసం 2 వందల ప్లేట్స్ అదనంగా తెప్పించాలన్నారు. క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# మాజీ ముఖ్యమంత్రికి కలిసి వచ్చిన టైం 11వ తారీకు 11 గంటలకు..

## -.టీడీపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య..



బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి కలిసొచ్చిన డేటు టైం11వ తారీఖున 11 మందితో 11 గంటలకు జగన్మోహన్ రెడ్డి తో కలిసిన వైసీపీ 11 మంది అసెంబ్లీ కి వెళ్లడానికి రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది ఇదేదో అసెంబ్లీ లో మాట్లాడటానికో ఇంకొకటో కాదు అంత సినిమా లేదు
60 రోజులు వరసగా అసెంబ్లీ కి వెళ్లకపోతే ఆ ఏమ్మెల్యే అనర్హుడు అవుతారు ఇప్పటికీ ఖా వాళ్ళు అసెంబ్లీ కి వెళ్ళి చాలా రోజులు అయ్యింది, ఇదే అదునుగా వీళ్లను భర్తరఫ్ చేసి ఎన్నికలకు వెళితే మన వైసీపీ కి 11 లో ఒకటే మిగులుతుంది అని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ప్రకారం నడుచుకుంటుంది, మన కూటమి కూడా సందు దొరికితే ఎన్నికలకు వెళ్లి వీళ్ళ డ్రామాలు కూలి ఇచ్చి తెచ్చుకున్న ఫేక్ ఆదరణ బట్టబయలు చేసే అద్భుత అవకాశం ఈ ఎన్నికలు అందుకే వీళ్ళు రాకుండ ఉంటే ఇక వచ్చే పని లేకుండా చెయ్యాలని డిసైడ్ అయ్యారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు తెలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది దానితో పాటు జీతాలు కూడా ఆగిపోతాయి ఎన్నికలు జరిగితే 11 సీట్లు పోయి నడి రోడ్లో నగ్నం గా నిలబెడతారు పరువు పోతుందిదని అందుకే అహంకారం ఆంభవం అన్ని ఇడిసిపెట్టి అసెంబ్లీ కి వెళ్లడానికి సమాయత్తం అవుతున్నారు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు..

# ప్రపంచ అపరాల దినోత్సవం...-డాక్టర్ పి వెంకట్రావు..



బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
పెదకాకానిలోని రైతు సేవ కేంద్రం వద్ద లాం అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రపంచ అపరాల దినోత్సవం (వరల్డ్ పల్స్ డే) ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో అపరాలకు సంబంధించిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డి. మోహన్ రెడ్డి అధ్యక్షత వహించి అపరాల పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు అన్నిటిని వివరంగా రైతులకు చెప్పినారు. అదేవిధంగా ప్రిన్సిపల్ సైంటిస్ట్ అగ్రానమి పి. వెంకట్రావు మాట్లాడుతూ మినుము, పెసర పంటలలో వచ్చు చీడపీడల గురించి వాటి నివారణ చర్యలు గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో కీటక శాస్త్ర విభాగం కు సంబంధించిన ప్రిన్సిపల్ సైంటిస్టులు డాక్టర్ ఎస్.వి.ఎస్ గోపాలస్వామి, డాక్టర్ ఎన్. సాంబశివరావు మాట్లాడినారు. అదేవిధంగా తెగుళ్ళ విభాగానికి సంబంధించిన డాక్టర్ పి.కిషోర్ వర్మ మాట్లాడుతూ తెగుళ్ల గురించి వాటి నివారణ చర్యల గురించి చర్చించినారు. తదుపరి విస్తరణ విభాగానికి సంబంధించిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్.సిహెచ్. శ్రీలత వాణి అపరా లలో కొత్త వంగడాల గురించి వివరించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో జన్యు శాస్త్ర విభాగానికి సంబంధించిన ప్రిన్సిపల్ సైంటిస్ట్.జె.సతీష్ బాబు మరియు ఎన్. హరి సత్యనారాయణ పాల్గొనినారు. తదుపరి గుంటూరు ఏరువాక కేంద్రానికి సంబంధించిన డాక్టర్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పెదకాకాని గ్రామంలోని పెసర, మినుము పంటలను రైతులతో కలిసి సందర్శించినారు. ఈ కార్యక్రమంలో గుంటూరు డివిజన్ ఏ డి ఏ. ఎన్. మోహన్ రావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క రైతు 11 అంకెలు గల విశిష్ట నమోదు నెంబర్(ఏపీ ఫర్) పొందవలెనని చెప్పినారు. ఏ పి ఫ్ ర్ నెంబర్ లేని రైతులకు రాబోయే రోజులలో వ్యవసాయశాఖ ద్వారా వచ్చు ఏ పథకం అయినా వర్తించదు. అలానే డ్రోన్ ఒబెరైజేషన్ గురించి చెప్పియున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు

# ఈనెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి... -సిఐటియు..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 10.
పెదకాకాని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్పు చేసి నాలుగు లేబర్ కోడులు తీసుకువచ్చిందని ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈనెల 12వ తేదీన పెదకాకాని సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి నిరసన ప్రదర్శన జరుగుతుందని ఈ నిరసన ప్రదర్శనలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల లో మార్పు చేసి కార్మిక చట్టాలు యాజమాన్లకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే లాగా గతంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల హక్కులను 8 గంటల పని 12 గంటలు చేయాలని కార్మికులు యూనియన్ పెట్టుకోవాలంటే యజమానుల అంగీ కారంతో పెట్టుకోవాలని 29 కార్మికు చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడలు గా మార్చారని ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ప్రైవేటీకరణ చేస్తున్నారని కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ఈనెల 12వ తేదీన జరిగే సమ్మె పెద్దకాకాని సెంటర్ నుండి జరిగే నిరసన ప్రదర్శనలో అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం వివో ఏ వీఆర్ఏ ఆటో భవనిర్మానం ముఠా ఉద్యోగులు రైతులు వ్యవసాయ కార్మికులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వాలకు కనివింపు కలిగేలాగా భారీ ప్రదర్శన జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# థామస్ ఎడిసన్ ఆవిష్కరణల వెనక తల్లి పాత్ర

నూతన ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ (1847, ఫిబ్రవరి 11, 1931 అక్టోబర్ 18) జీవితంలో ఎన్నో ఆవిష్కరణలు గావించాడు. ఆయన అసమాన కృషి వెనక కన్న తల్లి పాత్ర గురించి తెలిస్తే ఆశ్చర్యం కలుగమానదు. ఎడిసన్ బాల్యంలో ఆయన తల్లి నిజాన్ని దాచి, ముద్దుల కుమారునికి ఇచ్చిన స్పూర్తి ఆయనకు తెలియ కుండానే ప్రపంచంలో ఒక గొప్ప శాస్త్రవేత్తను చేయడానికి ఉపకరిం చింది. ఎడిసన్ పాఠశాల నుండి ఒక రోజు ఇంటికి వచ్చి, తనకు స్కూల్లో ఇచ్చిన ఒక లెటర్ ను తల్లికి ఇచ్చి... దానిని స్కూలు లో తనకు ఇచ్చారని, తల్లికి ఇమ్మన్నారని చెప్పి, దానిలో ఏముందో చదవి వినిపించ మన్నాడు. తల్లి ఆ లెటర్‌ను తెరిచి, చదువుతూ కళ్ళ నీళ్ళ పర్యంత మయింది. తన కుమారుడిని అక్కున చేర్చుకొని ఏడ్చింది. విషయం అర్థం కాని థామస్.. లెటర్ లో ఏముందని అడిగాడు. ఆమె ఆ లెటర్‌ను పట్టుకుని బిగ్గరగా చదువుతూ... "మీ కుమారుడు ఒక జీనియస్, అద్భుతమైన తెలివి తేటలు కలిగినవాడు , అయితే మేము ఇటువంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేము, ఇక్కడ థామస్‌కు చదువు చెప్పడానికి సరైన ఉపాధ్యాయులు లేక పోవడమే దానికి కారణం. అందుకే థామస్‌కు మీరు ఇంట్లోనే చదువు చెప్పండి" అని రాశారు అంటూ ఆమె చదివి చెప్పింది.నాటి నుండి థామస్ ఇంట్లోనే తన తల్లి వద్ద చదువుకోగా... తల్లి థామస్ చదువుపై అపార శ్రద్ధ పెట్టి ఒక గొప్ప మేధావిగా తీర్చిదిద్దింది. అలా తల్లి ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో స్వయం కృషితో థామస్ ఎడిసన్ ప్రపంచంలోనే గొప్ప ఆవిష్కర్తగా రూపు దిద్దు కున్నాడు. మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప శాస్త్రవేత్తగా చరిత్రలో మిగిలాడు. థామస్ ఎడిసన్ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక రైళ్ళలో న్యూస్ పేపర్లు, స్వీట్లు అమ్మేవాడు. అతి చిన్న వయస్సు లోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. 1861లో ఎడిసన్ "గ్రాంట్ ట్రంక్ హెరాల్డ్" అనే సాధారణ న్యూస్ పేపర్ నడిపాడు. 1862 లో ఎడిసన్ ఒక స్టేషను మాష్టర్ బిడ్డను ప్రమాదం నుంచి రక్షించి ప్రతిఫలంగా ఆయన వద్ద నుంచి టెలిగ్రఫీని నేర్చు కున్నాడు...తన టెలిగ్రాఫ్ పరికరాన్ని పరిస్థితుల కారణంగా విధిలేక అమ్ముకున్నాడు. 1878 లో ఎలక్ట్రిక్ బల్బ్ ను 1877 లో ఫోనోగ్రాఫ్ ను, 1887–1889 మధ్య లో టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్, గ్రామ ఫోన్, మోషన్ పిక్చర్ కెమేరా, తదితర ఎన్నింటినో ఆయన ఆవిష్కరించాడు. అక్టోబరు 18 1931న మరణించాడు. థామస్ పేరు ప్రతిష్టలు గడుస్తున్న సమయంలోనే ఆయన తల్లి మరణించింది. ఒకరోజు థామస్ తన ఇంట్లోని పాత వస్తువులు తొలగించే పనిలో.. బీరువాలో ఒక లెటర్ కనిపించింది. అది తాను పాఠశాలలో చదువుకుంటున్న రోజుల్లో ఉపాధ్యాయులు తనకు ఇచ్చిన లెటర్ గా గుర్తించాడు.ఆ లెటర్ది

చదివిన థామస్ ఒక్కసారిగా షాక్‌కు గురైనాడు. ఇంతకీ ఆ లెటర్‌లో ఏముందంటే 'మీ కుమారుడు థామస్ మానసికంగా చాలా బలహీనుడు. ఇలాంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేం. దయచేసి మీ అబ్బాయికి మీ ఇంట్లోనే చదువు నేర్పండి' అని వుంది. ఈ లెటర్ చదవగానే థామస్ కన్నీళ్లు ఆపుకోలేక పోయాడు. అప్పుడు థామస్‌కు.. తన తల్లి పడిన ఆవేదన, తనను మేధావి గా తీర్చి దిద్దడానికి ఆమె చేసిన కృషి, పడిన కష్టం గురించి స్పష్టమైంది. తన తల్లి గనుక ఆ లెటర్‌లో ఉన్నది ఉన్నట్లు చదివి ఉంటే... తన బలహీనత తెలిసిపోయి, తాను ఇన్ని ఆవిష్కర ణలు చేసే అవకాశమే ఉండేది కాదని అనుకుంటూ ఉద్వేగ భరితంగా, ఎడిసన్ తన డైరీలో వెంటనే... 'థామస్ ఎడిసన్ ఒక మానసిక వికలాంగుడైన అబ్బాయి. అతడిని మాతృమూర్తి ఈ శతాబ్దానికే మేధావిగా మార్చింది" అని రాసుకున్నాడు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మొదట మున్సిపాలిటీ, తరువాత పంచాయతీ ఎన్నికలు..

**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది. మార్చి 9వ తేదీన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం ముగియ వస్తుండటంతో, సకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ సిద్ధమవుతోంది. కొత్త ఓటర్ల జాబితా తయారు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్లు జారీ చేశారు.ఏపీలో మున్సిపాలిటీ, కార్పొరేషన్ల పదవీకాలం వచ్చే నెల 17తో ముగియనుంది. మరోవైపు గ్రామ పంచాయతీలో పదవీకాలం ఏప్రిల్ 2న ముగియనుంది. మున్సిపల్ పోరుకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే జిల్లాల వారీగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. 2026 జనవరి 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని కొత్త ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఎస్ఈసీ ఆదేశించింది. మార్చి 9న ఫోటోలతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఏపీలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలు (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) ఉన్నాయి. వీటిలో మెజారిటీ స్థానాలకు ఈ విడతలో ఎన్నికలు జరగనున్నాయి. 13,351 పంచాయతీలలో ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు మొదలు కానున్నాయి. ఇప్పటికే వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియపై అధికారులు చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాకు నోటిఫికేషన్ రావడమంటే ఎన్నికల నగరాలో తొలి ఘట్టం అని తెలిసిందే. స్థానిక సంస్థల నోటిఫికేషన్ తేదీపై స్పష్టత రావడంతో ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ, వైసీపీ రాజకీయ సమీకరణాలు మొదలుపెడతాయి.

## నైరాశ్యంలో వైసీపీ నేతలు

**నెల్లూరు ఫిబ్రవరి 10, పెన్ పవర్:** 2024 ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు వైసీపీ లో స్పష్టమైన ఉత్సాహం కనిపించలేదు. నెక్ట్స్ ఎన్నికలకు ఇంకా సమయం ఉందని భావించిన చాలా మంది నేతలు, ఇప్పుడే ఎందుకు బహిరంగంగా కదలాలన్న ఆలోచనలోనే ఉండిపోయారు. మరికొందరు మాత్రం పార్టీ కార్యక్రమాలకంటే తమ వ్యక్తిగత ఇమేజ్ పెంచుకోవడమే సరిపోతుందన్న భావనతో ముందుకు సాగారు. అందుకే గత 19 నెలలుగా పార్టీ పిలుపునిచ్చిన ఉద్యమాలు, నిరసనలకు పెద్దగా స్పందన కనిపించలేదు. పూర్తిగా దూరంగా కూడా ఉండకుండా, ప్రజల్లోకి వెళ్లినట్టు వెళ్లి, కార్యక్రమాలు జరిగాయన్న ముద్ర వేసినట్టే వ్యవహారం సాగింది.ఈ పరిస్థితిపై పార్టీ అధినేత జగన్ పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. నేతల్లో చురుకుదనం రావాలని, ప్రజల మధ్య కలివిడిగా ఉండాలని సూచనలు చేశారు. అయినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. అయితే ఇటీవల జరిగిన రెండు పరిణామాలు మాత్రం పార్టీ వాతావరణాన్ని పూర్తిగా మార్చేశాయి. ఒక్కసారిగా నేతలంతా ఏకం కావడం మొదలైంది. ఉత్తరాంధ్ర నుంచి సీమ వరకు వైసీపీ శ్రేణుల్లో కదలిక పెరిగింది.అంబటి రాంబాబు (, జోగి రమేష్ ఇళ్లపై దాడులు జరగడం ఈ మార్పుకు ప్రధాన కారణంగా మారింది. ఈ ఘటనలను పార్టీ నేతలు తేలిగ్గా తీసుకోలేదు. ఇది కేవలం వ్యక్తిగత అంశం కాదని, తమ రాజకీయ స్వరాన్ని అణిచివేసే ప్రయత్నంగా భావించారు. ముఖ్యంగా కాపు, బీసీ వర్గాలను ఏకం చేయడం, పార్టీ వాయిస్‌ను గట్టిగా వినిపించడం అవసరమని నాయకత్వం భావించింది. అందుకే ఈ అంశాలను భుజాన వేసుకుని, ప్రజల్లోకి వెళ్లేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.గతాన్ని పరిశీలిస్తే, ఇలాంటి పరిస్థితి ఒకప్పుడు టీడీపీలో కూడా కనిపించింది. 2019 నుంచి 2021 మధ్య ఆ పార్టీలోనూ నైరాశ్య వాతావరణం నెలకొంది. సమావేశాలు పెట్టినా పెద్దగా స్పందన రాలేదు. అయితే నందిగామ )లో చంద్రబాబు నాయుడు పై రాళ్ల దాడి, పార్టీ కార్యాలయంపై దాడులు జరిగిన తర్వాత పరిస్థితి మారింది. అప్పటివరకు వెనుకంజలో ఉన్న నేతలు ఒక్కసారిగా ముందుకు వచ్చారు. పార్టీని, నాయకుడిని కాపాడుకోవాలన్న భావన వారిని ఏకం చేసింది.ఇప్పుడు అదే తరహా సమీకరణ వైసీపీలో జరుగుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నేతలు వ్యక్తిగతంగా కాకుండా, సమష్టిగా పార్టీ కోసం నిలబడాలన్న భావన బలపడుతోంది. ఈ కదలిక ఎన్నికల వరకు ఎంతవరకు కొనసాగుతుంది, పార్టీకి ఎంత మేలు చేస్తుందన్నది కాలమే నిర్ణయించాలి. అయితే ప్రస్తుతం మాత్రం వైసీపీలో కనిపిస్తున్న ఐక్యత రాజకీయంగా కీలక సంకేతంగా మారిందని చెప్పాలి.

## ఏపీలో మరో అండర్‌పాస్

**నెల్లూరు, ఫిబ్రవరి 10, పెన్ పవర్:** ఏపీలో మరో అండర్‌పాస్ నిర్మాణం దిశగా కీలక ముందడుగు పడింది. నెల్లూరులో కీలకమైన అండర్‌పాస్ నిర్మాణానికి భూసేకరణ చేపట్టారు. ఇప్పటికే ఈ అండర్‌పాస్ నిర్మాణం కోసం రూ.115 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అధికారులు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి అన్ని కుదిరితే ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నెల్లూరుకు ఈ అండర్‌పాస్ కీలకంగా మారనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల్ని వేగవంతం చేసింది. రోడ్లు, రైల్వే లైన్లు, ఫ్లై ఓవర్లు, ఆర్వోబీలు, అండర్‌పాస్‌లు.. ఇలా ఎన్నో పనులు చేపడుతోంది. తాజాగా నెల్లూరు దగ్గర రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెడుతూ అండర్ పాస్ నిర్మాణానికి సిద్ధమైంది. నెల్లూరు సమీపంలోని చింతారెడ్డిపాళెం వెళ్లే జంక్షన్‌లో అండర్‌పాస్ నిర్మాణం చేయనున్నారు. ఈ అండర్ పాస్‌ను ఏకంగా ఆరు వరుసలుగా నిర్మించనున్నారు. వాస్తవానికి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గతేడాది నవంబరులో మంజూరు చేసింది. అంతేకాదు టెండర్ల ప్రక్రియను పూర్తి చేయగా.. ప్రస్తుతం భూసేకరణ చేపట్టారు. ఈ పనులు శరవేగంగా పూర్తిచేసి.. ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఈ అండర్‌పాస్ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు.ఈ అండర్‌పాస్ కోసం మొత్తం రూ.115.27 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. అయితే అండర్‌పాస్ నిర్మాణానికి 3.57 ఎకరాలు భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ నిధుల్లో రూ.22 కోట్లు భూసేకరణ కోసం కేటాయించారు. ఈ అండర్‌పాస్ కోసం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి.. వెంటనే అధికారులు పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అన్నీ కుదిరితే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అండర్‌సాస్ పనులు ప్రారంభించి.. దాదాపు 15 నెలల్లో పూర్తి చేయిస్తామని చెబుతున్నారు అధికారులు. అందుకే భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నారు అధికారులు.ఈ అండర్‌పాస్‌ను చింతారెడ్డిపాళేనికి వెళ్లే మార్గంలో నిర్మిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ జంక్షన్ నుంచి హరనాథపురం చివర కలిసే కృష్ణపట్నం రోడ్డు దగ్గర దాబా వరకు పనులు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ అండర్‌పాస్ ప్రస్తుతం సుమారు 2.12 కి.మీ. పొడవుతో ఉంది. ఇప్పుడు ఉన్న నాలుగు లైన్ల రోడ్డు స్థానంలో ఆరు వరుసల అండర్ పాస్ వచ్చేలా ప్లాన్ చేశారు. ఈ అండర్‌పాస్ అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాదాలు నియంత్రించొచ్చని.. ట్రాఫిక్ ఫ్రీ జర్నీ చేయొచ్చు అంటున్నారు. మొత్తం మీద నెల్లూరు నగరానికి మరో అండర్‌పాస్ రాబోతోంది.

## 21నియోజకవర్గాల్లో అభివృద్ధి సూపర్ గ్రేడింగ్ లు ఇచ్చిన ప్రభుత్వం

**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పనితీరు సూచీలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పరుగులు పెడుతోంది. వివిధ అభివృద్ధి ,సంక్షేమ సూచికల ఆధారంగా 175 నియోజకవర్గాల ర్యాంకింగ్స్ ఇచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ అభివృద్ధి సూచికలు , సంక్షేమ పథకాల అమలు, ప్రజల సంతృప్తిని ప్రాతిపదికగా తీసుకుని ప్రకటించిన ఈ ర్యాంకుల్లో మెజారిటీ నియోజకవర్గాలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాయి. మొత్తం 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలు ఏ ప్లస్ (ఆ+) గ్రేడ్ సాధించగా, 153 నియోజకవర్గాలు ఏ గ్రేడ్ దక్కించుకున్నాయి. కేవలం ఒకే ఒక నియోజకవర్గం బి గ్రేడ్‌కు పరిమితం కావడం గమనార్హం. వీటిలో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 13 నియోజకవర్గాలు రాష్ట్రానికి రోల్ మోడల్స్‌గా నిలిచాయి. రాష్ట్రంలోనే 93 శాతం మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది విజయవాడ పశ్చిమ నియోజకవర్గం. ఎమ్మెల్యే సుజనా చౌదరి మార్క్ అభివృద్ధికి నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలు, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, పారిశుద్ధ్య నిర్వహణలో సాధించిన పురోగతి ఈ ర్యాంకు సాధనలో కీలక పాత్ర పోషించాయి. క్షేత్రస్థాయిలో ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం , విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో సుజనా చౌదరి చూపిన చొరవ ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది.రెండవ స్థానంలో నిలిచిన గాజువాకకు 92 మార్కులు వచ్చాయి. నియోజకవర్గం పారిశ్రామికాభివృద్ధి , స్థానిక మౌలిక వసతుల కల్పనలో ఆదర్శంగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టారు. అలాగే, మూడవ స్థానాన్ని దక్కించుకున్న కాకినాడ నగర నియోజకవర్గం స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలులోనూ, పారదర్శకమైన ప్రజా పంపిణీ వ్యవస్థలోనూ మేటిగా నిలిచింది. డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజలకు చేరువ చేయడంలో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధుల కృషి స్పష్టంగా కనిపిస్తోంది.అలాగే నాలుగవ స్థానంలో నిలిచిన విజయవాడ తూర్పు నియోజకవర్గం కూడా పారిశుద్ధ్యం, పౌర సేవలలో అద్భుతమైన స్కోరును సాధించింది.


ఈ ర్యాంకింగ్స్ కేవలం అంకెలకు పరిమితం కాకుండా, ఎమ్మెల్యేల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రతి రూపాయి ప్రజల కోసమే ఖర్చు కావాలన్న ప్రభుత్వ సంకల్పం, ఈ ఫలితాల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిబింబిస్తోంది. ఏ ప్లస్ నియోజకవర్గాల స్ఫూర్తితో మిగిలిన ప్రాంతాల్లో కూడా పాలనను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## రాజ్యసభ రేసు... మా కో సీటు కావాలంటూ వినతులు



**విజయవాడ, ఫిబ్రవరి 10, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు 'రాజ్యసభ సీట్ల' చుట్టూ తిరుగుతున్నాయి. వచ్చే జూన్ నెలలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాల కోసం అధికార కూటమిలో ఇప్పటి నుంచే సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. శాసనసభలో కూటమికి ఉన్న తిరుగులేని బలంతో ఈ నాలుగు స్థానాలు ఏకగ్రీవం కావడం ఖాయమని తేలిపోవడంతో, ఆ సీట్లను దక్కించుకునేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది.ప్రస్తుత అంచనాల ప్రకారం, మొత్తం 4 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ రెండు, బీజేపీ ఒకటి, జనసేన ఒక స్థానాన్ని పంచుకునే అవకాశం కనిపిస్తోంది. తమకు ఖచ్చితంగా ఒక స్థానం కేటాయించాలని పవన్ కల్యాణ్ పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించినందున, తమ పార్టీకి పెద్దల సభలో ప్రాతినిధ్యం ఉండాలని జనసేన గట్టిగా కోరుతోంది.జనసేన కోటాలో సీటు దక్కితే, ప్రముఖ పారిశ్రామికవేత్త లింగమనేని రమేశ్ పేరు దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పార్టీకి ఆయన అందిస్తున్న సహకారం, పవన్ కల్యాణ్‌తో ఉన్న సాన్నిహిత్యం ఆయనకు ప్లస్ కానున్నాయి. టీడీపీతో సత్సంబంధాలు రమేశ్ కు కలిసొచ్చే అంశంఇక టీడీపీకి దక్కే రెండు స్థానాల కోసం పార్టీ సీనియర్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమా మహేశ్వర రావు, పార్టీ విధేయుడు కంభంపాటి రామ్మోహన్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత సభ్యుడు సానా సతీశ్ తన పదవిని రెన్యూవల్ చేసుకోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలు, పార్టీ అవసరాల దృష్ట్యా చంద్రబాబు ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.బీజేపీకి దక్కే ఒక స్థానం విషయంలో అత్యంత ఆశ్చర్యకరమైన చర్చ జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండి ఆ పార్టీ నుంచి బయటికొచ్చిన విజయసాయి రెడ్డి, అనూహ్యంగా బీజేపీ తరపున రాజ్యసభకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారనే వార్తలు రాజకీయ వర్గాలను షేక్ చేస్తున్నాయి. ఆయన ఇప్పటికే ఎంపీ పదవికి రాజీనామా చేయడం, బీజేపీ పెద్దలతో టచ్‌లోకి వెళ్లడం ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తోంది. ఇటీవలే తాను జూన్ నుంచి రాజకీయాల్లో యాక్టివ్ అవుతానని ప్రకటించడంతో రాజ్యసభ సీటు ఊహాగానాలు నిజమేనేమో అనిపిస్తోంది. అయితే, బీజేపీ అధిష్టానం స్థానిక నేతలకు ఇస్తుందా లేక బయటి వ్యక్తులను ప్రోత్సహిస్తుందా అనేది సస్పెన్స్‌గా మారింది.కూటమిలోని మూడు పార్టీల మధ్య ఎక్కడా అసంతృప్తి రాకుండా, సమన్యాయం ప్రాతిపదికన సీట్ల పంపకం ఉండాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. జూన్ నాటికి ఈ సమీకరణాలు మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా, ఈసారి ఏపీ రాజ్యసభ ఎన్నికలు కేవలం అభ్యర్థుల ఎంపిక మాత్రమే కాదు.. కూటమి పార్టీల మధ్య సమన్వయానికి, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు ఒక పరీక్షగా నిలవనున్నాయి.

## ఆల్ ఇన్ వన్ స్మార్ట్ కార్డులు



**ఏలూరు, ఫిబ్రవరి 10, పెన్ పవర్:**
పాలనలో సరికొత్త సంస్కరణలు తీసుకువస్తున్న ఏపీ ప్రభుత్వం మరో సరికొత్త ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని నిర్ణయించింది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందించనున్నారు. సోమవారం రోజున జరిగిన సమీక్షా సమావేశంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులపై అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. జూన్ నాటికి రాష్ట్రంలో స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు పౌరసేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా పాలనాపరంగా పలు సంస్కరణలు తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే పాలనలో టెక్నాలజీ వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే స్మార్ట్ రేషన్ కార్డులు అందించిన ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో స్మార్ట్ ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలోని కోటీ 40 లక్షల కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు అందించాలని ఆలోచన చేస్తోంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టమ్ ద్వారా వచ్చే జూన్ కల్లా రాష్ట్రంలోని కుటుంబాలకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డులు పంపిణీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.సంజీవని ప్రాజెక్టు, జనాభా నిర్వహణ, పౌష్టికాహారం వంటి అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సంజీవని ప్రాజెక్టు కింద జులై నాటికి రాష్ట్రంలోని 66 లక్షల హైరిస్క్ కేసులకు హెల్త్ స్క్రీనింగ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే ఫ్యామిలీ బెనిఫిట్ కార్డుల గురించి చంద్రబాబు చర్చించారు. జూన్ నాటికి రాష్ట్రంలోని కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు వచ్చే సంవత్సరానికి ఏపీని ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామని చంద్రబాబు తెలిపారు.మరోవైపు ఈ ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను ప్రభుత్వం
రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయనుంది. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కింద ఈ కార్డులను అందిస్తారు. ప్రతీ కుటుంబాన్ని ఓ యూనిట్ కింద పరిగణిస్తారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డుల మీద ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే ఆ కుటుంబం సమాచారం, వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు, పీ4 అంశాలు వంటివి తెలిసేలా ఈ కార్డులను డిజైన్ చేయనున్నారు.అలాగే ఈ కార్డుల సాయంతో రేషన్ కార్డు సేవలు, ఉపకార వేతనాలు, కులధ్రువీకరణ పత్రాలు, పింఛన్ల వివరాలు, వ్యాక్సినేషన్ వంటి వివరాలను ట్రాక్ చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్మార్ట్ ఫ్యామిలీ కార్డులలో కుటుంబం మొత్తం వివరాలు ఉండటంతో.. సంక్షేమ పథకాల అమలు సమయంలో అర్హులకు లబ్ధి చేకూరనుంది. అలాగే పౌరసేవలు వేగంగా అందుబాటులోకి వస్తాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన వెంటనే కుటుంబం మొత్తం సమాచారం ఉండటంతో పత్రాలను మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.

# వరల్డ్ కప్ రికార్డు నెలకొల్పిన న్యూజిలాండ్ ఓపెనర్లు

**యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఘన విజయం**

**ప్రపంచకప్ చరిత్రలోనే రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు**

**విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగిన ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్**

**తొలుత బ్యాటింగ్ చేసి 173 పరుగులు చేసిన యూఏఈ**

**15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించిన కివీస్**



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ తమ జైత్రయాత్రను కొనసాగించింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా మంగళవారం జరిగిన గ్రూప్-సి మ్యాచ్‌లో, యూఏఈపై 10 వికెట్ల తేడాతో రికార్డు విజయాన్ని నమోదు చేసింది. కివీస్ ఓపెనర్లు టిమ్ సీఫెర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి, టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో చెన్నైలో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచిన కివీస్, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. యూఏఈ నిర్దేశించిన 174 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 15.2 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఆరంభం నుంచే యూఏఈ బౌలర్లపై విరుచుకుపడిన సీఫెర్ట్ (42 బంతుల్లో 89 నాటౌట్), అలెన్ (50 బంతుల్లో 84 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. తొలి 6 ఓవర్ల పవర్‌ప్లేలోనే 78 పరుగులు రాబట్టి మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షం చేసేశారు. ఈ క్రమంలో వీరిద్దరూ అజేయంగా 175 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతకుముందు, యూఏఈ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో యూఏఈకి ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. కెప్టెన్ మహమ్మద్ వసీం (66 నాటౌట్), అలిషాన్ షరాఫు (55) అర్ధశతకాలతో రాణించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ రెండు వికెట్లు తీయగా, మిచెల్ శాంట్నర్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ విజయంతో న్యూజిలాండ్ గ్రూప్-సిలో తన రెండో విజయాన్ని నమోదు చేయగా, యూఏఈ ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలైంది.

# షాడ్లీ వాన్ షాల్క్‌విక్.. అదరగొడుతున్న USA బౌలర్.. ఒకే ఓవర్‌శ్రీలో పాక్‌శ్రీను కోలుకోలేని దెబ్బ కొట్టాడు !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖూూ బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ పాకిస్తాన్‌శ్రీతో జరిగిన మ్యాచ్‌శ్రీలోనూ అదరగొట్టాడు. ఒకే ఓవర్‌శ్రీలో రెండు వికెట్లు పడగొట్టి అప్పటి దాకా దూకుడుగా ఆడుతున్న పాక్‌శ్రీను దెబ్బ కొట్టాడు. రెండు సిక్సులు, ఒక ఫోర్ కొట్టి స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తున్న సయీమ్ అయూబ్ వికెట్ తీశాడు. అదే ఓవర్‌ఎలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా వికెట్ కూడా తీసి పాక్‌శ్రీకు చుక్కలు చూపించాడు. ఈ రెండు వికెట్లు తీసిన సమయానికి షాల్క్‌విక్ 2 ఓవర్లు బౌలింగ్ చేసి 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. టీమిండియాను బెంబేలెత్తించిన బౌలర్ కూడా షాల్క్‌విక్ కావడం గమనార్హం. సౌతాఫ్రికా సంతతికి చెందిన అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్ అద్భుత స్పెల్‌తో ఇండియా బ్యాటింగ్ నడ్డి విరిచాడు. ఆరో ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టి ఇండియాకు షాకిచ్చాడు. రెండో బాల్‌కు ఇషాన్ అనవసర షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఓ షాట్ పిచ్ బాల్‌తో తిలక్‌ను బోల్తా కొట్టించిన షాడ్లీ వాన్ తర్వాతి బాల్‌కే స్లో బౌన్సర్‌తో మరో హిట్టర్ శివం దూబే (0)ను డకౌట్ చేశాడు. దాంతో పవర్ ప్లేను ఇండియా 46/4తో ముగించింది. పేరున్న





హిట్టర్లంతా తడబడిన వేళ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుండి నడిపించడంతో టీ20 వరల్డ్ కప్‌లో ఇండియా శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. గ్రూప్ఎ మ్యాచ్‌లో టీమిండియా 29 రన్స్ తేడాతో అమెరికాను ఓడించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన ఇండియా 20 ఓవర్లలో 161/9 స్కోరు చేసింది. కెప్టెన్ సూర్య (84 నాటౌట్)కు తోడు తిలక్ వర్మ (25), ఇషాన్ కిషన్ (20) ఫర్వాలేదనిపించారు. అమెరికా బౌలర్లలో షాడ్లీ వాన్ షాల్క్‌విక్ (4/25) సత్తా చాటాడు. ఛేజింగ్‌లో యూఎస్ టీమ్ 20 ఓవర్లలో 132/8 స్కోరు చేసి ఓడింది.

# ఇది ఐసీసీకి భారీ విజయం: పాక్ యూటర్న్‌పై బీసీసీఐ ఫస్ట్ రియాక్షన్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 వరల్డ్ కప్‌లో ఇండియాతో మ్యాచ్ ఆడే విషయంలో పాకిస్తాన్ యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. బంగ్లాకు మద్దతుగా టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్‌ను బాయ్ కాట్ చేస్తామన్న పాక్.. ఐసీసీ చర్చలు జరపడంతో దారిలోకి వచ్చింది. బాయ్ కాట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించింది. దీంతో ఇండియా, పాక్ మ్యాచ్‌పై నెలకొన్న నీలినీడలు తొలగిపోయాయి.

తాజాగా ఈ అంశంపై బీసీసీఐ స్పందించింది. షెడ్యూల్ ప్రకారం పాకిస్తాన్ మ్యాచ్ ఆడేందుకు ఒప్పుకోవడం సంతోషంగా ఉందని పేర్కొంది. ఇది ఐసీసీ సాధించిన భారీ విజయమని బీసీసీఐ అభివర్ణించింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మీడియాతో మాట్లాడుతూ.. ఐసీసీ, పీసీబీ, బీసీబీ మధ్య జరిగిన చర్చల ఫలితం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వ్యక్తిగత అంశాలను పక్కనబెట్టి క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇది మంచి పరిష్కారమని అన్నారు. ఈ ఇష్యూపై ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించి యధావిధిగా మ్యాచ్ జరిగేలా కృషి చేసిన ఐసీసీకి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పాకిస్తాన్‌ను చర్చల పట్టికలోకి తీసుకువచ్చి 2026, ఫిబ్రవరి 15న షెడ్యూల్ ప్రకారం ఇండియా, పాక్ మ్యాచ్ జరిగేలా చేయడం ఐసీసీ సాధించిన అతి పెద్ద విజయమని ప్రశంసించారు. ఫిబ్రవరి 15న కొలంబోలో ఇండియా, పాక్ మ్యాచ్ యధావిధిగా జరుగుతుందని.. ఇది క్రికెట్ ప్రియులందరికీ శుభవార్త అని అన్నారు. షెడ్యూల్ ప్రకారం మ్యాచులు జరగనుండటంతో ఇండియా, శ్రీలంక వేదికలుగా జరుగుతోన్న ఈ వరల్డ్ కప్ గ్రాండ్ సక్సెస్ అవుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ‘ఓ రోమియో‘ కోసం తమన్నా, విక్రాంత్ మాస్సే త్యాగం!

ముంబయి అండర్ వరల్డ్ డాన్‌ల రియల్ స్టోరీస్‌లతో రూపొందిన బుక్ -మాఫియా క్వీన్స్ ఆఫ్ ముంబయి-. దీని ఆధారంగా ఇప్పటికే సంజయ్ లీలా భన్సాలీ -గంగుబాయి కతియావాడి-ని రూపొందించిన సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఇదే బుక్‌ని ఆధారం చేసుకుని విశాల్ భరద్వాజ్ మరో గ్యాంగ్‌స్టర్ స్టోరీని తెరపైకి తీసుకొస్తున్నారు అదే -ఓ రోమియో-. షాహీద్ కపూర్ హీరోగా నటించాడు. -యానిమల్- ఫేమ్ త్రిప్తి దిమ్రీ హీరోయిన్. ఫిబ్రవరి 13న భారీ స్థాయిలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీలోని కీలక పాత్రల్లో విలక్షణ నటుడు నానా పటేకర్, తమన్నా, దిషా పటానీ, అవినాష్ తివారీ, ఫరీదా జలాల్ నటిస్తున్నారు. మరో కీలక అతిథి పాత్రలో -12వ్థ ఫెయిల్- ఫేమ్ విక్రాంత్ మాస్సే నటిస్తున్నాడు. ముంబయి అండర్ వరల్డ్ డాన్ ఉస్తారాగా షాహీద్ కపూర్ నటించగా, అతని ప్రేయసి అఫ్షాగా త్రిప్తి దిమ్రీ నటించింది. ఇటీవల ఉస్తారా కుమార్తె అభ్యంతరాలు చెప్పడం, కోర్టును ఆశ్రయించడంతో వివాదంలో చిక్కుకున్న ఈ సినిమా ఎట్టకేలకు అన్ని అడ్డంకుల్ని అధిగమించి ఫైనల్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. తొలి సారి దర్శకుడు విశాల్ భరద్వాజ్ రా అండ్ రస్టిక్ కంటెంట్‌తో చేసిన ఈ మూవీ ఇప్పటికే బాలీవుడ్ ట్రేడ్ వర్గాలతో పాటు మేకర్స్‌లోనూ హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉంటే సినిమా రిలీజ్‌కి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ ప్రయోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ మూవీలో నటించిన తమన్నా, విక్రాంత్ మాస్సేలకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం నెట్టింట ట్రెండ్ అవుతోంది. ఈ మూవీలో తమన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, విక్రాంత్ మాస్సే కీలక అతిథి పాత్రలో కనిపించనున్నాడు.

అయితే ఈ క్యారెక్టర్ల కోసం ఈ ఇద్దరు స్టార్స్ ఓ త్యాగం చేశారట. ఈ విషయాన్ని దర్శకుడు విశాల్ భరద్వాజ్ స్వయంగా సినిమా ప్రమోషన్స్‌లో వెల్లడించడం గమనార్హం. ఇంతకీ విషయం ఏంటంటే ఈ మూవీలో నటించడానికి తమన్నా, విక్రాంత్ మాస్సే ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదట. డైరెక్టర్ విశాల్ భరద్వాజ్, నిర్మాత సాజిద్ నదియావాలాపై ఉన్న నమ్మకంతో ఎలాంటి పారితోషికం తీసుకోలేదట. రెమ్యూనరేషన్‌లకు మాత్రం ప్రియారిటీ ఇచ్చే బాలీవుడ్‌లో తమన్నా, విక్రాంత్ మాస్సే -ఓ రోమియో- కోసం ఎలాంటి పారితోషికం తీసుకోకుండా నటించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ మూవీలో తమన్నా రబియాగా, దిషా పటానీ జూలీగా కనిపించనున్నారు. విక్రాంత్ మాస్సే మాత్రం ఓ ప్రత్యేక అథిగా క్యారెక్టర్‌లో మెరవనున్నాడు. గతంలో విశాల్ భరద్వాజ్‌కు చేసిన ప్రామిస్ కారణగానే తను పారితోషికం తీసుకోలేదని చెబుతున్నారు. ఇక తమన్నా ఈ మూవీ కోసం 12 రోజులు కేటాయించిందట. స్టోరీతో తనది కీ రోల్ కావడం, తక్కువ టైమ్ మాత్రమే ఉండటం, మంచి ఇంపాక్ట్ కలిగించే క్యారెక్టర్ కావడం, విశాల్‌భరద్వాజ్ సినిమా కావడం వల్లే తమన్నా కూడా పారితోషికం తీసుకోలేదట.





**చాక్లెట్ లేదా ఎస్ప్రెస్సో? సాక్షి మాలిక్ యొక్క సిజ్లింగ్ మిర్రర్ మూమెంట్**





**మంగళ మ్యాజిక్ కోసం అభిమానులకు ఆశికా రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు**



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com